ప్రజాశక్తి

Vol. 2, no. 21

(Jun. 2, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 21

(Jun. 2, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0

PRAJASAKTI

Regd. No. M. 4480

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

★
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక
★

సంపుటి 2	బుధవారం 2-6-43 బెజవాడ	సంచిక 21

మనరాజకీయాలు

★ గాంధీవిడుదలే భారతసమస్యాపరిష్కారానికి మార్గం

కామ్రేడ్
మద్దుకూరి చంద్రశేఖరరావు

"గాంధీని జైలులో పెట్టడం ప్రభుత్వంజేసిన తెలివితక్కువ పనులన్నిటిలోకి పెద్దది. డైహార్డ్ మొండిఘటాల మాటల ననుసరించి ప్రభుత్వం యీ వూబిలో చిక్కింది. ఆదేవిధంగా దెబ్బలుశిక్షను భారతదేశంలో అమలుజరపడంవల్ల హిట్లరుకు వ్యతిరేకంగా మనం నైతిక ఆధిక్యతను గోల్పోయాము. వెంటనే చక్రవర్తి ఎట్టి షరతులులేకుండా గాంధీని విడుదలజేసి, తన మంత్రివర్గంయొక్క బుద్ధితక్కువకు క్షమాపణ చెప్పుకోవాలి. భారత సమస్యను పరిష్కరించడానికి యిదేమార్గం—" అని సుప్రసిద్ధ గ్రంధకర్త అయిన జార్జిబెర్నార్డ్‌షా గాంధిజీ విడుదల అవసరాన్నిగురించి ప్రకటన జేశాడు. ఈ ప్రకటన మిత్రరాజ్యాల ఆశయాలకు, బ్రిటీషు సామ్రాజ్యవాదులు అనుసరించుతున్న విధానానికి వున్న వైరుధ్యాన్ని తెలియజేసింది. హిట్లరుపద్ధతి అయిన ప్రజాపీడన కొనసాగించడంద్వారా హిట్లరును ఓడించడం సాధ్యంకాదని రుజువు జేసింది.

ఆదేవిధంగా బ్రిటీషుప్రభుత్వం గాంధీజీ లేఖను జిన్నాకు అందజేయ నిరాకరించినందులకు, కలసికొని మాట్లాడే అవకాశం యివ్వనందుకు బ్రిటీషుపత్రికలు ఆక్షేపించాయి. జాబును వంపనిరాకరించడం ప్రభుత్వంయొక్క బలహీనతను బయటపెడుతూందని కన్సర్వేటివ్ పత్రిక అయిన లండన్ టైమ్సు వ్రాసింది. భారత సమస్యను పరిష్కరించడానికి కొత్త ప్రయత్నం జరగాలని కోరుతూంది. మాంచెస్టర్ గార్డియన్ పత్రిక, "జిన్నా భారతదేశీయుల ఐక్యతను స్థాపించమని గాంధీజీని కోరాడు. బ్రిటను, ఇండియా, ప్రభుత్వాలుకూడ యిదివరకు తాముదే కోరుతున్నామని అనేకసార్లు ప్రకటించాయి. గాంధీజీలేఖను ఆపుజేయడంవల్ల ఇండియాప్రభుత్వం భారత ఐక్యతను నిర్మించడానికే అభ్యంతరం పెడుతోంది. ఇతరనాయకులను గాంధీజీని కలసికొనే అవకాశమిచ్చి, ఫలితం ఏమివస్తుందో ఎందుకుచూడరాదు" అని ప్రశ్నించింది. పార్లమెంటు సభ్యుడు లేబర్‌నాయకుడు అయిన చార్లెస్ అమ్మన్, "బ్రిటీషు సామ్రాజ్యములో అన్నిటికంటే త్వరగా పరిష్కరించవలసినది భారతదేశ సమస్య" అని డెయిలీ హెరాల్డు పత్రికలో (లేబర్) వ్రాశాడు.

మే 28, 30, తేదీలలో "వెంటనే భారతదేశానికి స్వాతంత్ర్యం యివ్వాల"నే నినాదాలు వ్రాసిన అట్టలతో ప్రదర్శనం ట్రెఫాల్గర్ స్క్వేర్‌లో జరిగింది. దీనిని ఇండిపెండెంటు లేబర్‌పార్టీ ఆర్గనైజు చేసింది. దీనిని బ్రిటీషుప్రభుత్వం నిషేధించింది. అయినా చిన్నచిన్న దళాలుగా విడిపోయి వీరు ప్రదర్శనం జరిపారు. వీరిలో 50—60 మంది ఫాల్గొన్నారని పెన్నర్‌బ్రాక్వే ప్రకటించాడు. ఇదివరకే ఇండియాలీగ్, బ్రిటీషు కమ్యూనిస్టుపార్టీ, భారతదేశ మిత్రులసమితి, వగైరా కలసి భారతసమస్యను వెంటనే పరిష్కరించాలనీ, జాతీయనాయకులను విడుదల చేయాలని, ఆందోళన చేస్తున్నాయి. ఇండిపెండెంటు లేబరుపార్టీ స్వంతంగా చిన్న ప్రదర్శనం జరిపేకంటే, భారతస్వాతంత్ర్యాన్ని కోరే తక్కిన గ్రూపులన్నిటితో కలసి పనిజేస్తే మంచి ఫలితం వుంటుంది. బ్రిటీషు ప్రభుత్వంపై హెచ్చుగా ఒత్తిడి చేయడానికి అవకాశం వుంటుంది.

భారత పత్రికలు

ఇండియా ప్రభుత్వం గాంధీజీలేఖను ఆపుజేసినందులకు భారత పత్రికలన్నీ తీవ్రంగా విమర్శించాయి. మితవాదులైన శివస్వామి అయ్యర్ ప్రభుత్వం యీ తెలివితక్కువ పనిద్వారా యిరుకున పడిందని అన్నాడు. సర్. యన్. గోపాలస్వామి అయ్యంగార్ ప్రభుత్వనిర్ణయంలో రాజనీతి పూర్తిగా లోపించిందన్నాడు. దీనివల్ల భారత ప్రతిష్టంభన తొలగించాలని ప్రభుత్వం కోరడం లేదని ప్రజలనుకొంటారన్నాడు. మొత్తంపై ఈ ప్రభుత్వచర్య ప్రజలందరిలో తీవ్రమైన అసంతృప్తి కల్గించింది. పత్రికలు నాయకులు, ప్రభుత్వపాలసీని నిరసించాయి. ఆంగ్లో యిండియన్ పత్రిక 'పయినీర్' సైతం ప్రభుత్వనిర్ణయం అర్ధంలేనిది, ఏవిధంగాను సమర్థింప వీలులేనిది అని వ్రాసింది.

ముస్లిం పత్రికలు

ముస్లింలీగ్ పత్రిక అయిన డాన్‌పత్రిక "తామేమీ చేయకుండా కూర్చోవడం, ఇతరుల ప్రయత్నాలను ఆటంకపరచడమే ఇండియాప్రభుత్వ పాలసీయా?" అని ప్రశ్నించింది. ఉత్తరాన్ని ప్రకటించకుండా, కలసికొనే అవకాశం యివ్వబడదని ప్రకటించినందుకు ప్రభుత్వాన్ని నిరసించింది. జైళ్ళలోవున్న రాజకీయ నాయకులతో రాయబారాలకు అవకాశం యివ్వబడదనడంలో అర్ధంలేదంది. గత చరిత్రలో బ్రిటీషు ప్రభుత్వం ఐర్లండునాయకులతో ఎలా సంధిచేసికోవలసి వచ్చిందో ఉదాహరణ పూర్వకంగా తెలిపింది. లక్నో ఉర్దూ దినపత్రిక సర్‌ప్రాజ్ గాంధీజీ తన కర్తవ్యం నెరవేర్చాడనీ, ప్రభుత్వనిర్ణయాన్ని నూటికి 90 మంది ప్రజలు నిరసించుతారనీ వ్రాసింది. ముస్లింలీగ్ దినపత్రిక "డెయిలీహాక్" ఇప్పటికైనా పరిస్థితులను గమనించి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని, జిన్నా-గాంధీజీలు కలసికొనే అవకాశమివ్వాలని హెచ్చరించింది.

సింధు ముస్లింలీగ్ సహాయకార్యదర్శి సేత్ యూసఫ్ అబ్దుల్లాహరూన్, ఎం.యల్.ఏ., ప్రభుత్వం గాంధీజీ జాబును ఆపడాన్ని భారతదేశంలోనూ, బయటా కూడ ప్రజలందరూ నిరసించుతారు అని చెప్పాడు. ఇది ముస్లింజాతికి పరీక్షసమయమనీ, ముస్లింప్రజ లందరికండ్లు జిన్నావైపు నిరీక్షించి చూస్తున్నాయనీ చెప్పాడు. బెంగుళూరు ముస్లింలీగ్ కార్యదర్శి ప్రభుత్వచర్యకు దేశమంతటా తీవ్రమైన కోపం, నిరసనభావం, వ్యాపించుతుందన్నాడు. ప్రభుత్వం యిద్దరు ముఖ్యనాయకులను కలసికునే ఏర్పాట్లు చేయడంద్వారా టునీషియా విజయోత్సవాన్ని జరిపితే బాగుండేది అన్నాడు.

అజాద్ ముస్లింబోర్డు కార్యదర్శి డాక్టరు షౌకతుల్లా అన్సారీ, యస్. ఏ. బ్రెల్వీగారలు ప్రభుత్వచర్యను నిరసించారు. ప్రభుత్వం, హిందూ-ముస్లిం ఐక్యత లేకపోవుటే అధికారం జాతీయప్రభుత్వానికి అప్పగించడానికి వున్న ఆటంకమని అనేకసార్లు సాకులు చెప్పింది. హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రయత్నమైన గాంధీజీలేఖను ఆపుజేయడం ప్రభుత్వ వాదనలోని బూటకత్వం వెల్లడి చేసింది. హిందూ - ముస్లిమ్ ఐక్యతకు దారితీసే ప్రయత్నా లన్నిటినీ అజాద్ ముస్లింబోర్డు బలపరుస్తుంది.

ఈవిధంగా ముస్లింపత్రికలు, ప్రజాభిప్రాయం ప్రభుత్వచర్యను నిరసించాయి. కాని లీగ్ అధ్యక్షుడైన మహమ్మదాలీ జిన్నా ప్రభుత్వచర్యను నిరసించలేదు. తాను లీగ్ మహాసభ ఉపన్యాసంలో కోరింది యిలాంటిలేఖ మాత్రమే కాదన్నాడు. ఆగష్టు తీర్మానాన్ని ఉపసంహరించుకొని, పాకిస్థాన్ విషయమై చర్చించడానికి అంగీకరించుతూ, జాబు వ్రాసినట్లయితే ప్రభుత్వం జాబును ఆపేదికాదన్నాడు. పైగా గాంధీ జాబు ఉద్దేశ్యం ప్రభుత్వంతో ముస్లింలీగ్‌కు తగాదా పెట్టడమనీ, లీగ్‌ను తన విడుదలకు ఉపయోగించుకోవడమనీ, ఆక్షేపించాడు. ముస్లింప్రజలు కోరుతున్న స్వాతంత్ర్యపిపాసకు జిన్నాప్రకటన ప్రాతినిధ్యం వహించలేదు. ప్రభుత్వంతో ఏమి తగవు వస్తుందో అనే భీతివల్ల ప్రభుత్వాన్ని గాంధీలేఖ అపుజేసినందుకైనా ఖండించలేదు. అందుచే జిన్నా ప్రకటన సామ్రాజ్యవాదులకు, లీగ్ ప్రత్యర్థులైన హిందూమహాసభ నాయకులకు, జాతీయైక్యత రాకుండా చేయడానికి అవకాశ మిచ్చాడు. దీనివల్ల ముస్లిం ప్రజలకు స్వయంనిర్ణయహక్కు రాదు. బానిసత్వంలో మరగవలసి వస్తుంది.

జిన్నాధోరణి ముస్లిం నాయకులలో అసంతృప్తిని కలిగించింది. బొంబాయి ముస్లింనాయకుడు, జిన్నా దాగుడుమూతలాడుతున్నాడని ఆక్షేపించాడు. తన కోర్కెలకు కాంగ్రెసు లొంగకపోతే జిన్నా ఆర్డినెన్సు పాలనక్రింద వుండడానికి, పాకిస్థాన్ సమస్యను వెనకబెట్టడానికికూడ సిద్ధపడుతున్నాడనీ, ఇలాంటి నిరర్ధకమైన యెత్తులకు ముస్లింప్రజలు లొంగిపోగూడదనీ హెచ్చరించాడు. సెంట్రల్ అసెంబ్లీ సభ్యుడు కమాలుద్దీన్ అహమ్మద్, లీగ్ మహాసభ ఉపన్యాసానికి - ఇప్పటి జిన్నా ప్రకటనకు ఎంతో వైరుధ్యముందన్నాడు. బహుళా రాష్ట్రాలలో లీగ్ మంత్రివర్గాలను భద్రపరచుకోడానికి ప్రభుత్వపాటకు తాళం వేస్తున్నాడు కాబోలనీ, జిన్నా మరేమిచెప్పినా దేశంలో ముస్లిం ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు హిందూ - ముస్లిం ఐకమత్యాన్ని కోరుతున్నారనీ "పచ్చగడ్డిపై పరున్న కుక్కపాలసీ"ని నిరసించుతున్నారనీ చెప్పాడు. ఆల్ ఇండియా ముస్లింలీగ్ కౌన్సిల్‌సభ్యుడు, "ప్రభుత్వచర్య లీగ్‌కు సవాలు" వంటి దన్నాడు. లీగ్ - కాంగ్రెసు ఐకమత్యాన్ని అరికట్టి, రెండిటికి స్వాతంత్ర్య ప్రభుత్వాధికారం యివ్వ నిరాకరించడమే ప్రభుత్వపాలసీగా వుందన్నాడు. వెంటనే ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశం జరపాలనీ, కేవలం ప్రకటనలతో లాభంలేదనీ చెప్పాడు.

జిన్నా తనకు అందనిలేఖకు జవాబిచ్చేకంటే, ప్రభుత్వచర్యను చర్చించడానికి నాయకుల సభనుపిలిస్తే ముస్లింలీగ్ ప్రతిష్ఠ ఇనుమడించేదని రాజగోపాలాచారి ప్రకటించాడు. జిన్నా అవలంభించినపద్ధతి ముస్లింలీగ్ గమ్యస్థానానికి, భారతస్వాతంత్ర్య ఆశయానికి విరుద్ధమన్నాడు. ఇప్పటికైనా జిన్నాజీ ముస్లింలీగ్ ఆశయాలు, భారతీయు లందరి ఆశయాలు నెరవేరడానికి యీ పద్ధతి మాని, నాయకుల సభను పిలవాలనికోర్తారు.

31—5—43.

ప్రజాశక్తి కార్యాలయం ప్రచురణశాఖ

గమనిక

★

1. పుస్తకాలు కోసం మనియార్డర్లు పంపేటప్పుడు పోస్టల్‌చార్జీకూడా పంపాలి.
2. ఉత్తరాలు, మనియార్డర్లు, మొదలైనవి ప్రచురణశాఖకు సంబంధించినవైతే, ఆశాఖ మేనేజరు పేరనే పంపాలి. ఒకే ఉత్తరంలో వ్రాస్తే వేరువేరు చీటీలు పెట్టాలి.
3. చెక్కులు పంపేటప్పుడు, బ్యాంకు కమీషన్‌తో సహా పంపాలి.

— మేనేజరు

ప్రజాశక్తి

బుధవారం 2-6-1943

జిన్నాజీకి గాంధీజీ లేఖ

గాంధీజీ ముస్లింలీగ్ అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నాను కలసికోవాలని జాబు వ్రాశాడు. ఆ జాబును జిన్నాజీకి అందజేయ నిరాకరించుచూ ఇండియాప్రభుత్వం ఒక ప్రకటన జేసింది. ఇండియా యుద్ధకృషికి యిబ్బందికల్గించే ఉద్యమాన్ని ప్రోత్సహించినందుకు జైలునం దుంచబడినవారికి రాజకీయ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపడానికి అవకాశాలు కల్గించమని ప్రభుత్వం ఖచ్చితంగా తెలిపింది. గాంధీజీ అట్టి ఉద్యమాన్ని నిరశించలేదు కాబట్టి, ఆయనకు రాజకీయ వ్యవహారాలలో పాల్గొనే అవకాశం యివ్వడం ప్రమాదకరమని ప్రభుత్వం కరకుగా వాదించుతోంది.

గాంధీజీ జిన్నాజీకి జాబు వ్రాయడంలో జాతీయైక్యత వైపు ఒకడుగు ముందువేశాడు. కాంగ్రెసు — ముస్లింలీగ్ ఐక్యతను నిర్మించడానికి సంభాషణలకు జిన్నాజీని ఆహ్వానించి హిందూ - మహమ్మదీయ మైత్రికి ముందంజ వేశాడు.

ఇండియామంత్రి, వైస్రాయిలు భారతీయులలో ఐకమత్యం లేకపోవటమే భారత సమస్యాపరిష్కారానికి ఆటంకంగా వుందని పదేపదే చెబుతున్నారు. కాని, జాతీయనాయకుడైన గాంధీజీ జైలునుంచి ప్రధాన రాజకీయసంస్థలైన కాంగ్రెసు-ముస్లింలీగ్‌ల మధ్య ఐక్యతనిర్మించడానికిప్రయత్నించుచుంటే వారే మూర్ఖంగా అడ్డు తగులుతున్నారు. అందుకు ప్రభుత్వం చూపిన కారణాలలో సత్యం మృగ్యం. ఏమంటే—ఉపవాస సమయంలో ప్రకటింపబడిన లేఖలలో గాంధీజీ ఆగస్టు 9 తరవాతజరిగిన విధ్వంసక చర్యలు కాంగ్రెసు కార్యక్రమం కాదని స్పష్టపరిచాడు. అకస్మికంగా నాయకులను అరెస్టుచేయుటద్వారా ప్రభుత్వమే ప్రజలను రెచ్చగొట్టిందనీ, అందుచే అరాజక కార్యాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని తేటతెల్లం జేశాడు. కాంగ్రెసు మిత్రమండలి విజయాన్నే కోరుతూందనీ, యుద్ధకృషిని ప్రజలందరి సహకారంతో జయప్రదంగా జరపడానికే జాతీయప్రభుత్వం స్థాపించమని పట్టుబట్టిందనీ, బొంబాయి తీర్మానాన్ని పునరుల్లేఖించాడు.

కాని ప్రభుత్వం వీటివన్నిటినీ లక్ష్యంచేయలేదు. ఎందుచేత? నేడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు మిగిలిన బలమల్లా భారతీయులలో ఐక్యత లేకపోవుటే. అనగా, మన బలహీనతే వారిబలం. అందుకే ప్రభుత్వం భారతీయులలో ఐకమత్యం రాకుండా చేయడానికి సర్వవిధాలా కృషిచేస్తూంది. గాంధీజీ లేఖను ఆపుచేయడం, జిన్నాను కలసికునే అవకాశ మివ్వకపోవడం, సామ్రాజ్యవాదుల పాలసీలో ఒక భాగంమాత్రమే. అందువల్లనే లేఖను ఆపడానికి ప్రభుత్వం చెప్పిన కారణాలు కుంటివాదనలతో కూడుకొని వున్నాయి.

దీనితోపాటు ప్రభుత్వం ముస్లింలీగ్ నాయకులను దువ్వడానికి, రాష్ట్రాలలో మెజారిటీవున్నా—లేకపోయినా సరే మంత్రివర్గాలను ఏర్పరచుతోంది. సరిహద్దురాష్ట్రంలో ఏర్పరచింది. బీహారు, మధ్యరాష్ట్రాలలోనూ ఆఖరుకు మద్రాసులోకూడ అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముస్లింలీగ్ సభ్యులను, హిందూమహాసభవారిని, తదితరప్రభుత్వ జోహుకుంలను కలపి - వారికి శాసనసభలలో మెజారిటీ లేకపోయినా సరే—మంత్రివర్గాలను ఏర్పరచాలని ప్రయత్నించుతోంది. దీనిద్వారా సామ్రాజ్యవాదులు రెండు లక్ష్యాలను సాధించ జూస్తున్నారు.

1. ముస్లింలీగ్ నాయకులను దువ్వి జాతీయైక్యత రాకుండా చేయాలని; కాంగ్రెసును ఒంటరిగా చేయాలనీ.

2. భారత సమస్యాపరిష్కారాన్ని కోరుతున్న ప్రపంచప్రజలకు, రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు ఏర్పడి తమతో సహకారం చేస్తున్నాయని కండ్లుకప్పి, కాంగ్రెసుతో రాజీ అవుసరంలేదని నిరూపించాలని ప్రభుత్వప్రయత్నం. అందుకే గాంధీజీ లేఖను ఆపింది; అందుకే వివిధరాష్ట్రాలలో మెజారిటీవున్నా లేకపోయినా మంత్రివర్గాలను నిర్మించాలని ప్రయత్నించుతోంది.

భారత స్వాతంత్ర్యాన్ని కోరే దేశభక్తులు ఈ ప్రభుత్వ ఎత్తులకు, పై యెత్తులను వేయాలి. మరింత పట్టుదలతో జాతీయైక్యతకు కృషిచేయాలి. జైలు బయటవున్న ముస్లింలీగ్ నాయకుడు జిన్నాజీ గాంధీజీవగైరా కాంగ్రెసు నాయకుల విడుదలకు కృషి చేయవలసింది. తన్ను కలసికోవాలనే గాంధీజీ లేఖను ఆపిన ప్రభుత్వ చర్యను నిరసించవలసింది.

కాని, జిన్నాజీ అలాచేయలేదు; 1942 ఆగష్టు బొంబాయి తీర్మానాన్ని ఉపసంహరించుకుంటే ప్రభుత్వం జాబును ఆపేది కాదని ప్రభుత్వవాదననే తానూ అనుసరించాడు. లేఖను పూర్తిగా ప్రకటించనందుకు ప్రభుత్వాన్ని ఆక్షేపించలేదు. పైగా ప్రభుత్వముతో ముస్లింలీగ్‌కు పేచీపెట్టడమే లేఖ ఉద్దేశమట. పాకిస్థాన్ విషయమై చర్చించడానికి సిద్ధపడినట్టువ్రాస్తేను, ఆగష్టు బొంబాయి తీర్మానాన్ని ఉపసంహరించుకుంటేనూ లేఖను ఆపుచేయడానికి ప్రభుత్వానికి ధైర్యం వుండేది కాదట. ఇంతకూ ఆ లేఖలో ఏముందో ప్రకటించబడలేదు. కాని, లేఖను చూడకుండానే యీ విధంగా అందజేయనందుకు ప్రభుత్వాన్ని ఖండించకుండా, గాంధీజీ ఉద్దేశాలనే శంకించడం జిన్నావంటి ప్రజానాయకుని హోదాకు తగినపనికాదు॥

భారతప్రజలను చీల్చడానికి, తమనిరంకుశప్రభుత్వాన్ని సాగించడానికి, సామ్రాజ్యవాదులుచేయుచున్న కుట్రను పైన తెలిపాము. గాంధీజీ ఒకడుగు ముందుకువేశాడు. కాని, జిన్నా తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ముందుకు రాలేదు. కొన్ని జాతీయ పత్రికలు అపుడే ప్రభుత్వానికంటే జిన్నానే దుమ్మెత్తిపోస్తున్నాయి. అది పరిస్థితులను మరింతపాడు జేస్తుంది. విముక్తికి మార్గంకాదు. ఏమంటే జాతీయైక్యత ఒక్కటే నేడు జాతీయ ప్రభుత్వానికి, దేశరక్షణకు, భారతస్వాతంత్ర్యానికి మార్గం. ముస్లిం ప్రజలతో సహా భారత ప్రజలందరూ స్వాతంత్ర్యాన్ని కోరుతున్నారు. అందుచే సామ్రాజ్యవాదులు పెట్టే ఆటంకాలన్నిటినిదాటి మనం జాతీయైక్యతను నిర్మించాలి.

కాంగ్రెసును మినహాయించి నిర్మించబడే మంత్రివర్గాలు ప్రజా ప్రభుత్వాలు కాజాలవు. ప్రభుత్వ నిరంకుశాధికారులచేతిలో కీలుబొమ్మలు మాత్రమే అవుతాయి. అందుచే అవి ముస్లింలీగ్‌కు ప్రభుత్వాధికారాన్ని యిచ్చుటలేదు సామ్రాజ్యవాదుల వలలోపడి కీలుబొమ్మ మంత్రివర్గాలు ఏర్పర్చితే ముస్లిం ప్రజలకు స్వయం నిర్ణయహక్కు రాదు. వారు తక్కిన ప్రజలందరితోపాటు బానిసత్వంలోనే వుండిపోతారు. జాతీయైక్యంద్వారా ఏర్పడే జాతీయప్రభుత్వమే ముస్లిం ప్రజలకు స్వయం నిర్ణయహక్కునిస్తుంది. మాతృదేశాన్ని రక్షించి, భారతస్వాతంత్ర్యాన్ని స్థాపించుతుంది. ఈ సత్యాన్ని ముస్లిం ప్రజలకు నచ్చచెప్పాలి. అఖిలపక్ష మంత్రివర్గాలే ప్రజాయిబ్బందులను తొలగించగలవనీ, నిరంకుశోద్యోగుల చర్యలను అరికట్టగల నీ, రుజువుచేయాలి. అపుడే ముస్లింలీగ్ నాయకులను ప్రభుత్వవలలో పడకుండా చేయగల్గుతాము ముస్లిం ప్రజాసాయంతో కాంగ్రెసు-లీగ్ ఐక్యతపై ఆధారపడిన జాతీయ ఐక్యతను నిర్మించ గల్గుతాము.

వెంకటగిరి పట్టణ కమ్యూనిస్టుల సమావేశం

కామ్రేడ్ బి. శంకరయ్యగారి అధ్యక్షతకింద 23-5-43 న వెంకటగిరి పట్టణ కమ్యూనిస్టు సమావేశం జరిగింది. పదిమంది పార్టీసభ్యులు, 15 గురు అభిమానులు సభలో పాల్గొన్నారు. అధ్యక్షుడు భారతకమ్యూనిస్టుపార్టీ చరిత్రను తెలిపి, జనరల్‌బాడీ మీటింగుల ఆవశ్యకతను విశదపరిచారు. తరువాత కామ్రేడ్ పి. రామకోటయ్య, ఆగష్టు ఘటనల తరువాత పార్టీసాధించిన విజయాలను, ముఖ్యంగా వెంకటగిరి కమిటీచేసిన సేవను, లోటుపాట్లను వివరించారు. తరువాత ప్రస్తుతం పార్టీని ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విధానం సూచిస్తున్న రిపోర్టును ఆమోదించడమయినది.

సమావేశానికి హాజరయినవారు తమ అనుభవాలను వివరించారు. ఇంతవరకు జమీందారుమధ్య, ఆర్థిక ఇబ్బందులమధ్య పడి నలిగిపోతూ పార్టీకి తగినంత సేవ చేయలేదనీ, ఇక మీదట శక్తినంతటినీ వినియోగించి సేవచేస్తామనీ ప్రతిజ్ఞ తీసుకొన్నారు. పార్టీ అభిమానుడయిన ఒక చేనేత పారిశ్రామికుడు తన సైకిలుని పార్టీ కిచ్చివేశాడు.

యాభైఏండ్లకు మించిన వయసుగల శ్రీ బి తిమ్మయ్యగారు, తాను చెరువుల మరమ్మతును గురించిన నండూరి ప్రసాదరావుగారి వ్యాసం చదివి వెంటనే పార్టీఆఫీసుకువచ్చి, మొట్టమొదట పార్టీనిగురించి ఎలాతెలుసుకొన్నారో తెలియజేశారు. అందరినీ పార్టీపని చేయండని ఉద్బోధించారు. మరొక పార్టీసభ్యుని సహాయంతో తాను వెంకటగిరి, రాణీపేట, కాశీపేట, బంగారుపేటలలో పనిచేస్తానని చెప్పారు. వీరి వుత్సాహం, కార్యదీక్ష తక్కిన వారందరినీ ఉత్తేజ పరచింది.

జూన్ 10
కూలీ రైతు సామరస్య దినము

ఆహారపదార్థాల, జీవితావసర వస్తువుల, ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. డెల్టా తాలూకాలలో యితర అవసరముల కొరకై సామాన్య రైతులందరు తమకు చాలీచాలనంత ధాన్యం వుంచుకొని మిగతాది అమ్మివేశారు. పేదరైతులు అప్పుడే అప్పులు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలోనే తిరువూరు వగైరా మెట్ట తాలూకాలలో దారుణమైన కరువు యేర్పడింది. ఇదివరకు ఐస్తీకి వెళ్ళిన ధాన్యం తిరిగి గ్రామాలకు బియ్యంగా వచ్చేవి ఏరోజుకారోజు కొనుక్కునే వ్యవసాయకూలీలు వగైరాలకు కార్తీక మాసాల్లో రెండునెలలు తప్పుకరువు వచ్చేది. కాని ఎప్పుడూ గింజలు దొరికేవి ధాన్యం నేడు గ్రామందాటితే జిల్లాలు దాటుతూవున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం యీ విధంగా యిప్పటికి పండిన పంటలో మూడువంతులు ధాన్యం జిల్లాదాటిపోయింది. దీనికితోడు ప్రభుత్వం కమాండియరింగు పెట్టి, స్థానికావసరములను గుర్తించకుండా గ్రామాల్లో మిగిలియున్న ధాన్యాన్ని వశపరచుకొని తీసుకపోతూంది. దానితో వ్యవసాయకూలీలకు ఈసంవత్సరం యీవత్తు తప్పు. గింజలు—రేటీ కరువు ఏర్పడుతుంది. మూడు మాసములలోనే యీ కరువు యేర్పడు సూచనలు కన్పిస్తువి.

వ్యవసాయమే ఆధారంగా పెట్టుకొని గ్రామాల్లోవున్న రైతులు, కూలీలు, వ్యవసాయపు పనులకు, తిండి గింజలకు ఒకరిపైన ఒకరు ఆధారపడి వున్నారు గింజలేకపోతే దోపిడీలు ఆరాజకంతో గ్రామ రక్షణలు బలహీనపడతవి. వైషమ్యాలు పెరిగిపోతవి. నిర్బంధవిధానానికి దారితీసిపరచినవార మవుతాం. దేశమునకు పునాది అయిన గ్రామ రక్షణయే బలహీనపడితే, దేశాన్ని జపాన్ ప్రమాదంనుండి రక్షించలేకపోతాం. ఈ ప్రమాదాన్నుండి దేశాన్ని రక్షించాలంటే ప్రజలే ముందుకు రావాలి. జాతీయైక్యతకు పునాదియైన గ్రామఐక్యత సాధించాలి. భారతదేశం మొత్తంమీద జాతీయైక్యతకు హిందూ - ముస్లిం ఐక్యత ఎంత ప్రాముఖ్యమైనదో, ఆంధ్రరాష్ట్రంలో కూలీరైతు సామరస్యం అంత ప్రాధాన్యత వహిస్తుంది. ఈ ఐక్యతతోనే ఆహారసమస్యను పరిష్కరించగలం; జాతీయనాయకులను విడుదల చేయించగలం; జాతీయ ప్రభుత్వాన్ని సాధించగలం; గ్రామరక్షణను, దేశరక్షణను బలపరచి, జపాన్ ప్రమాదాన్ని ఎదుర్కొనగలం.

ఇంత రాజకీయ ప్రాముఖ్యతగల కూలీరైతు సామరస్యాన్ని సాధించుటకు, విభేదాలు తొలగించుటకు కూలీ రేటు ప్రథమసోపానం. 166 సేనుల బస్తా ఎన్ని రూపాయలు అమ్మితే అన్ని అణాలుగాని, అంత విమ్మతుగల ధాన్యంగాని, కనీసపు కూలీ రేటు - విశ్రాంతిగాక దినమునకు 7 గంటలు పని—కూలీ, రైతుసంఘాలు ఎన్నడో ఆమోదించినవి. దీనిని ఆచరణలోపెట్టి, కూలిరైతు సామరస్యానికి గట్టి పునాదివేయుటకు జూన్ 10 వ తేదీ కూలీ రైతు సామరస్య దినంగా జిల్లాలోని కూలీలు రైతులు అందరూ జరపాలి. నాటి కార్యక్రమం జయప్రదంగా జరుపుటకు, స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అన్ని కూలీ, రైతుసంఘాలు కూలీ, రైతు సేవకులు, కమ్యూనిస్టులు ఇప్పటినుండి కార్యక్రమం వేసుకొని పనిచేయాలి, గ్రామకూలీ రైతుసంఘాల తాలూకా కార్యనిర్వాహకవర్గ సమావేశాలు జరిపి, కూలీ రైతు సామరస్య తీర్మానాన్ని చర్చించాలి.

నాటి కార్యక్రమం

(1) ఉదయం గ్రామంలోని కూలీ, రైతు పెద్దలను సమావేశపరచి కనీస కూలీ రేటును అంగీకరించునట్లు చెయ్యాలి. దానిని ముఖ్యంగా ధాన్యరూపంలో యిచ్చునట్లు చెయ్యాలి.

(2) సాయంత్రం కూలీ రైతుల వూరేగింపు జరిపి బహిరంగసభ జరుపుట, సభలో స్థానికపరిస్థితులను దృష్టిలో వుంచుకొని కూలీరైతు సామరస్యావశ్యకత (కూలీ రైతు సంఘాలు ఆమోదించిన తీర్మానం ఆధారం చేసుకోవాలి) అందుకు కనీస కూలీరేటు పరిష్కారం ఎలా ప్రథమ సోపానంగా పనిచేస్తుందో చెప్పాలి.

హెచ్చరిక

గాంధీజీ లేఖలు బైటపడిన పిదప విధ్వంసక చర్యలనుండి చాలమంది దేశభక్తులు విరమించిరి. కాని, యిందుకు ఆరాజకమే విప్లవమను కొందరు కూలీరైతు సామరస్య మసాధ్యమని అనవసర వైషమ్యాలను కూలీ రైతులమధ్య పెంచి, ప్రతి యింటికి వ్యాపించిన ఆహారసమస్య పై అతి ప్రమాద కరమైన ఆరాజకాన్ని తెచ్చుటకు ప్రయత్నిస్తున్నారు. అనవసర వైషమ్యాలను అనాటిసభలో లేకుండా, ప్రధాన సమస్యయైన కూలీ రైతు సామరస్యావశ్యకతను గురించి, ఆచరణకు దిగుటయే ప్రధాన సమస్యగా పెట్టుకొని కూలీలు, రైతులు సామరస్య దినమును జయప్రదంగా జరుపుటకు హెచ్చరిస్తున్నాము.

కంఠంనేని చలపతిరావు,
కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ కమిటీ కార్యదర్శి;
అమనర్లపూడి వెంకటసీతారామారావు,
జిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి;
గుంటూరు బాపనయ్య,
జిల్లా వ్యవసాయకూలీ సంఘకార్యదర్శి.

వీరజ్యోతి

—కామ్రేడ్ "వసుమతి"

[illegible] మోరిగింది!
[illegible] చెవుని బొగర్లాష్ట్రంల!
[illegible] పాకిస్తాన్ సంభాషణ [illegible] ఆగిపోయింది.
ఆకాశం [illegible]
[illegible]
[illegible] విమానాలు
[illegible] దాక్కున్నాం.
[illegible] విమాన విధ్వంసక పిరంగులు [illegible] చెవులుచిల్లిపోతున్నాయి. మరఫిరంగులు [illegible] మండుతున్నాయి. మధ్య [illegible] బద్దలయేటంతటి బాంబుల [illegible]
[illegible] మరో నేరిమంది ఉన్నారు. వా [illegible] అలీఖాన్ ఉన్నాడు అందరూ చెవుల్లో వేళ్ళు [illegible]
[illegible] భయం [illegible]
[illegible] అనే ముక్కలు అప్రియ [illegible]
[illegible] హిందువుని నంటోధిస్తు [illegible]
[illegible] రాననే!
[illegible]
[illegible] పేచిపెక్కడ?
[illegible]
[illegible] విమానాలు [illegible] తిరిగాయి.
[illegible] విమానాల్ని కొట్టేశారట!
[illegible] మారింది.
[illegible] ప్రజలు గోంగోలు పెరుగుతున్నారు. చేతి [illegible] పిన్నా పెద్దా పరుగెత్తు [illegible] రేపన్నది [illegible] వాక్సని అవ [illegible] పిల్లలు
[illegible] ఉండమనడు!
[illegible] పురి కొల్పడమూ — అది [illegible]
[illegible] ప్రాణం [illegible] రాజకీయాలు [illegible] జరుగుతున్నది.
[illegible]
[illegible] ముక్క నమ్మేట పెట్టుటామా— [illegible] కారణం తెలిసు. [illegible]
[illegible] వ్యక్తిమా [illegible] పెన్నిధి [illegible]

అల్లీఇల్లు చేరుకునేసరికి మళ్ళీ సైరన్ గోల పెట్టింది! ఇద్దరం ఇంట్లోకి దూరిపోయేం. ఇల్లు మార్కెట్టుకి దగ్గరగా ఉంది. నేను వసారాలో ఉండిపోయేను, అల్లీ తెరవతం ఇంట్లోకి వెళ్ళిపోయేడు.

మళ్ళీ, విమానహోరులో, టపటపలు, ధణధణాలు! ప్రపంచం ఘూర్ణిల్లుతూంది!

నాజన్మలో ఎన్నడూ వినని మహావ్రేలుడు!

కాలుకిందభూమి కదిలింది!

అల్లీ చిన్నపిల్ల నావేపు పరుగిడుతున్నట్టుంది!

నేనుకింద పడిపోయేను.

నామీద యేదో కూలిపోతూంది!

పిల్ల కావుమంది!

కళ్ళుమూసికాను!

విప్పేను!

అంతా రక్తం! మాంసపుముద్ద! ఆతురకపిల్ల!

దూలం, ఒక కొన పిల్లమీద, రెండవది భోషాణం పెట్టెమీద పడింది! నన్నుకూడా చంపకుండా, ఈ దారుణ బీభత్స దృశ్యాన్ని చూడ కాపించింది!

• • •

మెల్లిగా, పెంకులు, పెల్లలు, సున్నం, దులుపుకొని లేచేను. అల్లీని పిలిచేను. లోనికి రమ్మన్నాడు. లోన ఒకగది మూల్గుతూంది!

అల్లీ భూమి కదిలేసరికి నడివాకిల్లోకి తూలిపోయేడు—బ్రతికేడు. అతనిభార్య!

మూల్గుతోంది!

ఆమెను పెంకులూ, పెల్లలు, పట్టెలు, సున్నం, కప్పేసి వున్నాయి. అవన్నీ పైకి తీసేసేం. ఆమె మీద ఒక లావాటి పట్టె పడ్డది. కాని గోడనానుకొంది. లేకుంటే ఆమె ఒత్తిపోయేదే! దెబ్బలు తగిలేయి! తలమీద పెద్ద దెబ్బ తగిలింది. కట్టుకట్టేసేను. ఆమె నోటరదిమాపింది అల్లీపెరట్లోకిపోయేడు—నూతిగట్టు కూలింది. దగ్గిరే మార్కెట్టులోనే బాంబు పడేసుంటాడు దుర్మార్గుడు! రాక్షసి!

అల్లీ ఎలాగో పైకితోయి నీళ్ళు తెస్తూ "బాయీ! కన్నతల్లీ!"

అతని ఆతుర్దా రెప్పలంచుల నిలిచింది!

ఇంకెక్కడి కన్నతల్లి! చేతితో చేదందుకొని వసారాలోకి చూపేను! నెత్తుటిముద్ద!

అతనికళ్లు తిరిగేయి! తూలిపోతున్నాడు! అతన్నాది. ముఖంమీద నీళ్ళు జల్లేను. తెప్పరిల్లేడు.

ఆమె యింకా మూల్గుతోంది.

ముందు భార్యని చూసుకోవున్నాను. అతడు ఆమె నోట నీళ్ళుపోసేడు. ఆమె త్రాగింది. కళ్ళు విప్పింది. కన్నీళ్ళు కారుస్తున్న భర్తను చూచి ఏమన్నట్టుగా చిరిమురి పెట్టింది.

• • •

నేపోయి పిల్లమీద ఇద్ద 'దైరివ్' పట్టా తొలగించేను. ఆపిల్లను పైకితీసేను. ఎలాతీసేనో నాకేతెలీదు! కడుపు కలచేసేంత దృశ్యం! పిల్ల-కా రక్తం, మాంసపుముద్ద! కాని ముఖం మురువుగులుకుతూంది! అల్లీ కడుపు పినికేస్తుంది! భోరున ఏడ్చేడు!

కొంత నే ఊరుకోబెట్టేను.

"జపాన్ దుష్మన్! పెధవ! అమాయకప్రజలమీద బాంబులు వేస్తాడే, వాడినేంచేసేమని?"

"పులి, ఏంచేసిందని హారిణాన్ని మింగబోతుంది! వెట్టివాడా! జపాన్ ఫాసిస్టు మృగమనిఎరుగవా!"

"ఎంత దారుణమైపోయింది భాయీ!" అల్లీ మళ్ళీ ఏడుపు మొదలెట్టేడు. చీకటి ముసురుతోంది.

ఏదో బస్సు శబ్దంలాగుంది. వీధిలోకి వెళ్ళి చూచాను. అది ఎంబ్యులెన్సుకారు! ఆపేను.

వెంటనే అల్లీ భార్యను స్ట్రెచ్చరుమీద ఎక్కించి, కారులో పడుకోబెట్టే. కారు ఆసుపత్రికి దూసుకుపోయింది.

ఆసుపత్రిలో ఆమెకు చేయవలసిన ఉపచారాలన్నీ చేసేరు.

"తగిలింది తలకు దెబ్బ! ఏసమయంలో ఎలా గుండెలో చెన్నరేం [illegible] [illegible] పర్వతో [illegible]

• • •

వెన్నెల మారింది. [illegible] విధియ అల్లీ [illegible] వేయి [illegible] వార్డుపై [illegible] అతని ముఖం మాచేను—అతనికళ్ల రక్తరం [illegible] ఉన్నాయి. ఆకళ్ళల్లో అరుణజ్యోతులు వెలుగుతున్నాయి!

"భాయీ!" నాచేతిని బాదించేడు.

"నువ్వు హిందువుడివి! నేనుమహమ్మదీయుడివి. మనిద్దరికి ఏమిటి భేదం! ఇద్దరికి వచ్చిన ఆపద ఒకటే! అనుభవిస్తున్న బానిసత్వమూ ఒకటే! మన ఆశయాలూ వాంఛితాలూకూడ ఒకటే! ఇన్నాళ్లు అంధకారంలోపడి, అజ్ఞానంలోపడి, ప్రపంచ వర్తమాన శక్తుల్ని తెలిసికోలేక, ఒకరి పీక ఒకరు ఏమకోవాలని చెడిపోయేం! ఇక మనం ఏకం కావాలి; సత్వరంగా! ఈక్షణంలో! లేకుంటే మా పాకిస్థానూ ఉండదు! మీ అఖండ హిందూస్థానూ ఉండదు! ఉండేది జపానుకి ఊడిగం చేయబోయే బానిస భారతదేశం!"

"సోదరా! మనదేశ స్వాతంత్ర్యానికి, మనదేశ భావి సౌభాగ్యానికి, ప్రపంచశాంతికి, కళ్యాణానికి, ఐక్యతకి, మనం మానవజాతికి తలమానికంగా, ఏకం కావాలి! యుద్ధం అమానుషమైనా, అమాయకప్రజల్ని, ఏమీ ఎరుగని చీకన్నతల్లిలాంటి పసికందుల్ని..."

"అవును భాయీ! అవును," అల్లీ నాచేతుల్ని నులిపేస్తున్నాడు నాకు నొప్పి కలుగలేదు! అతని ముఖంలో, కోపం, ఏడుపు మిళితమైన నొప్పి కనిపిస్తుంది.

"దారుణంగా, అమానుషంగా, మృగాలలా పడింపనున్న జపాను ఫాసిస్టు రాక్షస సంహారానికైనా, మనం ఆయుధాలు ధరించి యుద్ధంచేయాలి!" అని కూడ అంటున్నారు.

అల్లీకళ్లల్లో వేయి యుగాల మహమ్మదీయుల వీరజ్యోతి వెల్గిపోతుంది!

సవరణ

19 వ తేదీ వెలువడిన ప్రజాశక్తిలో 7 వ పేజీలో "కార్మికలోకం" అన్న శీర్షికక్రింద గ్రూపూర్వుల "కోలవరేటివు స్టోర్సు మూసివేశారు" అని వ్రాయబడింది. మూసివేసింది కోఆపరేటివుస్టోర్సుకాదు, చౌక అంగడి, ఈ సవరణను పాఠకులు గమనింప ప్రార్థన.

—సంపాదకుడు

అయ్యో హిట్లరూ -

—కామ్రేడ్ సుందర [illegible]

స్టాలిన్‌గ్రాడ్ దాక - సాగిరావచ్చు [illegible]
[illegible] మట్టుబెట్ట - [illegible]
అర్చు నా కన్నవల్లబడ్డవోయి హిట్లరూ
[illegible] - దూకి ముందు [illegible]
[illegible] పట్టబోవ - లాగికన్ను [illegible]
అర్చు నా గుండెవల్లబడ్డవోయి హిట్లరూ
[illegible] లేవి - [illegible]
పేదు పేన [illegible] - [illegible]
అర్చు నా కన్నవల్లబడ్డవోయి హిట్లరూ
స్టాలిన్‌గ్రాడ్ వద్దనాడు - [illegible]
[illegible] పేదు పేన - [illegible]
అర్చు నా కన్నవల్లబడ్డవోయి - హిట్లరూ
[illegible] - [illegible]
[illegible] - [illegible]
అహ నీ అక్క, కుదిరిపోయెనోయి హిట్లరూ
[illegible] పేదు [illegible] వైరిమూక [illegible]
చెదరని [illegible] - [illegible]
అహ నీ తిక్క కుదిరిపోయెనోయి హిట్లరూ
[illegible] గుంపులన్ని - [illegible]
[illegible] - [illegible]
ఓరి నవ్వువచ్చె నాకు చాల హిట్లరూ
[illegible] - అంతనాక [illegible]
[illegible] - హిట్లరూ
అర్చు నవ్వువచ్చె నాకు చాల హిట్లరూ
హీనమైన పేదు పేన - మానవతి [illegible]
నావహింవ బెట్టినందు కావనాదు మరణమన్న హిట్లరూ
అర్చు నాకదుపుకోత తీరెనోయిహిట్లరూ

రాయలసీమ కరువునిధి

20-5-43 నుండి 26-5-43 వరకూ జమాఖర్చులు

జమ		ఖర్చు	
క్రిందటివారం ప్రకటించిన జమలు	2699-12-11	క్రిందటివారం ప్రకటించిన ఖర్చులు	2309-5-0
నందిగామతాలూకా రైతుసంఘంద్వారా	24- 8- 0	పక్కార్లకు	
పంకాయల బంగారతల్లిగారు	100- 0- 0	బళ్ళారి జిల్లా క్యాంపులు	
మునగాల కుటుంబరావుగారు	10- 0- 0	కొక్కరచేడు	40-6-0
పాటిబండ్ల కేశవరావుగారు	5- 0- 0	ఉపహారారు	40-8-0
భీమవరపు కోటిరెడ్డిగారు	2- 0- 0	కర్నూలు జిల్లా క్యాంపులు	
బాపట్లతాలూకా కమ్యూనిస్టుకమిటీద్వారా	29- 0- 0	బొల్లవరం	20-4-0
తిరువూరుతాలూకా రైతుసంఘ అర్గనైజరుద్వారా	30- 0- 0	జిల్లా రైతుసంఘంద్వారా కరువు బాధితులకు	350-0-0
గుంటూరుజిల్లా రైతుసంఘంద్వారా	160- 0- 0		2760-9-0
తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘంద్వారా	100- 0- 0	నిలనిల్వ	404-11-11
అదిరెడ్డి అప్పారావుగారు	1- 0- 0		3165-4-11
దోమ నారాయణరావుగారు	1- 0- 0		
కర్రి నరసింహామూర్తిగారు	1- 0- 0		
వీరహాపరంలో పిల్లలకమూర్తు	2- 0- 0		
	3165- 4-11		

నండూరి ప్రసాదరావు
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి.
27—5—43

రీసెటిల్మెంటు రేట్లు రద్దుచేయాలి!

రైతుల ఆందోళన

★

రీసెటిల్‌మెంటు రేట్లను రద్దుచేయాలని, పొగాకు పన్ను చట్టాన్ని రాష్ట్ర రైతుసంఘం సూచించిన సవరణతో మార్పుచేయాలని తీవ్రమైన ఆందోళన జరుగుతోంది.

సత్తెనపల్లి తాలూకా

సత్తెనపల్లి తాలూకాలో 6 దళాలు 90 గ్రామాల్లో సంచారం చేశాయి. మొత్తం 7759 మంది సభలకు హాజరయ్యారు. 2850 కరపత్రాలు పంచిపెట్టారు. "పొగాకు పన్ను చట్టం మార్చాలి" అనే మహజరుపై [illegible] మంది, రీసెటిల్‌మెంటు రేట్లను రద్దు చేయాలనే మహజర్లపై 3817 మంది సంతకాలు చేశారు.

మే 10 వ తేదీనుంచి 20 వ తేదీవరకు వివిధ గ్రామాల్లోనూ సంచారం చేసిన దళాలన్నీ సత్తెనపల్లి చేరుకున్నాయి.

కొత్త వర్షం కురుస్తున్నా 30 గ్రామాలనుంచి అనువందలమంది రైతులు "తగ్గాలి తగ్గాలి పొగాకు పన్ను" "పోవాలి పోవాలి రీసెటిల్మెంటు" అనే గీతాలతో ఊరేగింపు జరిపి తాలూకా కచేరీదారువద్దకు [illegible] తాలూకా రైతుసంఘం తరఫున [illegible] శ్రీ [illegible] అమరారెడ్డిగారు మహజర్లను అందజేశారు. రాయపూరంలో గుంటూరు జిల్లా రైతుసంఘ కార్యదర్శి కొల్లా వెంకయ్యగారు, [illegible] రైతుసంఘ కార్యవర్గ సభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు పాల్గొన్నారు. ప్రచార సంద [illegible] సేకరించిన స్థానిక యిబ్బందుల్ని [illegible] పొందుపరచారు.

[illegible] విషయాలను ప్రభుత్వానికి తెలియజేస్తానని, స్థానిక సమస్యల విషయంలో రైతుసంఘం [illegible] తీసుకొని స్థానిక యిబ్బందుల్ని తొలగించడానికి కృషిచేస్తానని తాశీల్దారు సమాధానం చెప్పారు.

తెనాలి తాలూకా

తెనాలి తాలూకాలో సంచారం చేస్తున్న మూడో [illegible] ఫిర్కాలో 16 వ తేదీనుంచి 30 వ తేదీ వరకు సంచారంచేశారు ఈమని, పెరవలి పాలెం, చినపాలెం, శృంగారపురం, దుగ్గిరాల మొదలైన గ్రామాలలో బహిరంగసభలు పెట్టారు. మొత్తం సభలకు 487 మంది హాజరయారు.

నాల్గవ ప్రచారకదళంవారు మే 16 వ తేదీన బయలుదేరి 28 వ తేదీవరకు పాంచాలవరం, అమృతలూరు, గోవాద, మూల్పూరు, పేరుకి వగైరా 12 గ్రామాల్లో సంచారం చేశారు. సభలకు 2700 మంది పురుషులూ, 550 మంది స్త్రీలూ వచ్చారు మహజర్లపై 800 సంతకాలు చేయించారు.

గుంటూరుతాలూకా

గుంటూరు తాలూకా వట్లపూడిఫిర్కాలో సంచారం చేస్తున్న ప్రచారదళం 17 వ తేదీని ప్రారంభించి మెల్లెంపూడి, నూతక్కి గ్రామాల్లో సభలు జరిపారు. మూడువందలమంది రైతులు సభలకు హాజరయ్యారు. చిర్రావూరు, పెదవడ్లపూడి గ్రామాల్లో మహజర్లపై సంతకాలు తీసికొన్నారు. ప్రతిచోటా రైతులు విరివిగా మహజర్లపై సంతకాలు పెట్టుతున్నారు.

తాడికొండ ఫిర్కాలో సంచారం చేస్తున్న ప్రచారకదళంవారు 17 వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు పొన్నెకల్లు, పెనిగళ్ళ, లాంని, తాడికొండ గ్రామాల్లో సంచారం చేశారు. సభలకు 9 వందలమంది హాజరయ్యారు. మహజర్లపై రైతులు విరివిగా సంతకాలు చేస్తున్నారు. ఈ దళంవారు తాడికొండ తిరునాలలో రాయలసీమ కరువునిధికి 40 రూపాయలు వసూలు చేశారు.

పొన్నెకల్లులో 18 వ తేదీన ఊరేగింపూ, బహిరంగసభా జరిగింది. సభకు వందమంది హాజరయ్యారు.

నర్సరావుపేటతాలూకా

నర్సరావుపేట తాలూకాలో సంచారంచేస్తున్న 2 వ ప్రచారకదళం 15 వ తేదీన కనుపర్తిలో 2 గ్రామ సమావేశాలూ, ఒక బహిరంగసభ ఏర్పాటుచేశారు. సభకు నాలుగువందలమంది హాజరయ్యారు.

16 వ తేదీన రావిపాడులోనభ జరిగింది. మూడు వందలమంది సభకు వచ్చారు. 17 వ తేదీన రూపెనగుంట్లలోనూ, 18 వ తేదీన దేవవరంలోనూ సభలు జరిగాయి. మొత్తం 850 మంది సభలకు హాజరయ్యారు

20 వ తేదీన చేజర్లలో ఒక గ్రూపు సమావేశం ఏర్పాటుచేయబడింది. 21 తేదీన సంతగుడిపాడులో రెండు గ్రూపు సమావేశాలూ, ఒక బహిరంగ సభ జరిగాయి వందమందిపైగా హాజరయ్యారు. అన్నిచోట్లా మహజర్లపై రైతులు విరివిగా సంతకాలు చేశారు

బాపట్ల తాలూకా

బాపట్ల తాలూకాలో సంచారం చేస్తున్న మూడవ ప్రచారకదళంవారు 21 వ తేదీన సంతరావూరులోనూ, 22 వ తేదీన కుంకలపర్తిలోనూ సభలు జరిపారు. సభలకు 650 మంది హాజరయ్యారు.

ఏలూరు తాలూకా

ఏలూరు తాలూకాలో 11 వ తేదీన పాతపెదపాడు చాటపర్రు గ్రామాల్లోనూ, 12 వ తేదీన సత్యవోలు, కొవ్వలి గ్రామాలలోనూ, 14 వ తేదీన వునుకొల్లులోనూ, 15 వ తేదీన [illegible]లోనూ, 16 వ తేదీన పెదఎడిమిలోనూ, దుగ్గిరాలలోనూ, 19 వ తేదీన అంకన్నగూడెంలోనూ రైతుసమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో రీసెటిల్‌మెంటు రేట్లను రద్దుచేయాలనీ, పొగాకు బిల్లును రాష్ట్రరైతుసంఘం సూచించిన సవరణలతో మార్పుచేయాలనీ, మద్రాసు [illegible] వడ్డీ బిల్లును రాష్ట్రరైతుసంఘం సూచించిన సవరణలతో చట్టం చేయాలనీ తీర్మానించారు.

19 వ తేదీన సమావేశమైన బెజవాడ తాలూకా కొల్లవల్లూరు గ్రామ రైతుసంఘంవారు రీసెటిల్‌మెంటు రేట్లను రద్దుచేయాలనీ, పొగాకుపన్ను చట్టంలోనూ, ఇరిగేషన్ బిల్లులోనూ రాష్ట్రరైతుసంఘం సూచించిన సవరణలతో మార్పుచేయాలనీ తీర్మానించారు.

★

కాటాకూలీల విజయం

కృష్ణాజిల్లా వీరంకిలాకులో కమీషన్ కొట్లలో పనిచేస్తున్న కాటాకూలీలు నిత్యావసర వస్తువుల ధరలు పెరగటంవల్ల కాటాకూలి పెంచవలసినదిగా యజమానుల్ని కోరారు కాని యజమానులు కూలి పెంచకుండా కాలయాపన చేస్తూవచ్చారు. మే 6 వ తేదీన కూలీలంతా సమ్మె చేశారు. జిల్లా రైతుసంఘ సభ్యులు కొల్లి వెంకటసుబ్బయ్యగారు జోక్యం కల్పించుకొని తగాదా పరిష్కారం చేశారు.

బస్తా ధాన్యం ఖరీదు ఆరురూపాయలుంటే మూడు బస్తాలకూ కాటాకూలి 1-8-0 చొప్పునా, ఆపైన పెరిగే ప్రతి రూపాయకూ [illegible] చొప్పునా [illegible] అంగీకరించారు. బస్తాధర 12 రూపాయలు మించితే ఆపైన ప్రతి రూపాయకూ 0-2-0 చొప్పున ఏర్పాటుచేయటానికికూడా అంగీకరించారు. పసుపు [illegible] ప్రకారం పాతరేటు 1-14-0 బదులు ఇప్పుడు 2-12-0 యివ్వాలి. ఇదేవిధంగా కొట్టుపోత, [illegible] పసుపు వగైరా పనులమీదకూడా పెంపుదల ఉంటుంది.

★

వ్యవసాయకూలీ సమావేశాలు

మొదటి కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీసమావేశం మే 23 వ తేదీన చినఓగిరాలలో శ్రీ కొత్త [illegible] రావుగారి అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ [illegible] సభను ప్రారంభించారు కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావుగారు స్వాగతోపన్యాసం చేశారు. వివిధప్రాంతాలనుండి మొత్తం 182 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. 60 మైళ్ళ దూరంనుంచికూడ ప్రతినిధులు దళాలుగా బయలుదేరి నడచి వచ్చారు. సమావేశంలో కయ్యూరు కామ్రేడ్సును [illegible] ఉరిశిక్ష [illegible]. [illegible] ఆహారసమస్యను గురించి, అధికోత్పత్తిని గురించి, కూలీల పామరస్యాన్ని గురించి, మంగళాపురం కేసుల్ని గురించి తీర్మానాలు చేశారు.

యుద్ధ అలవెన్సుకోసం కృషి చేస్తున్న ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ కార్మికుల పైదుగురిని పనిమండి తొలగించిన ఫ్యాక్టరీ యజమానుల చర్యల్ని తీవ్రంగా నిరసించారు. ఎట్టి షరతులూ లేకుండా వెంటనే వారిని పనిలో చేర్చుకొని, కార్మికుల కనీసకోర్కెలను నెరవేర్చవలసిందిగా ఫ్యాక్టరీయజమానుల్ని కోరారు. పని [illegible] పెద్ద కార్మికుల సహాయ నిధికి నాల్గు రూపాయలు. వాళ్ళదాంట్లపైనే పూడు వసూలు చేసి ఇచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా రైతుసంఘం తరపున కామ్రేడ్ రావినేని వీరయ్య, జిల్లాకమ్యూనిస్టుకమిటీ తరఫున కామ్రేడ్ కాలాది వెంకటేశ్వరరావూ పాల్గొని కూలీ రైతుసామరస్యాన్ని గురించి. ప్రస్తుత సమయంలో కూలీల కర్తవ్యాన్ని గురించీ ఉపన్యసించారు.

[illegible]వరం, బందరు తాలూకా వ్యవసాయ కూలీ సంఘాలు [illegible], పుల్లమిల్లి, మంగళాపురం, వెల్లిపాడు కార్మికసంఘాలకూ ఎర్రజెండాలను బహూకరించారు.

ఈ సంవత్సరం దివితాలూకాలో 98 సంఘాలూ, 8436 సభ్యులూ, గుడివాడ తాలూకాలో 40 సంఘాలూ 2781 సభ్యులూ, గన్నవరం తాలూకాలో 45 సంఘాలూ, 3100 సభ్యులూ, బందరు తాలూకాలో 25 సంఘాలూ 2850 సభ్యులూ, బెజవాడ తాలూకాలో 24 సంఘాలూ, 1477 సభ్యులూ, నూజివీడు తాలూకాలో ఒక సంఘమూ, 111 సభ్యులూ, మొత్తం జిల్లాలో 241 సంఘాలూ, 18555 సభ్యులూ ఉన్నారని కార్యదర్శి తన నివేదికలో తెలియజేశాడు.

నూతన సంవత్సరానికి కామ్రేడ్ గుంటూరు బాపయ్యను అధ్యక్షుడుగనూ, కామ్రేడ్ మేకల శ్రీరాములును ప్రధాన కార్యదర్శిగనూ, కామ్రేడ్ ఇంగు [illegible] సహాయకార్యదర్శిగనూ, కామ్రేడ్స్ చల్లపల్లి నారాయణరావు, కొమ్మూరి ఏసురత్నం, అయ్యంకి [illegible] రెడ్డి లక్ష్మయ్య, పాగోలు జ్ఞానసుందరరావు, కొల్లిపాక అబ్బయ్య, పోతరాజు హరిదాసు, అన్నవరపు ప్రసాదరావుగార్లను కార్యవర్గసభ్యులుగనూ ఎన్నుకున్నారు.

దివితాలూకా కూలీసమావేశం

దివితాలూకా కూలీ ప్రతినిధుల సమావేశం 15 వ తేదీన పెదప్రోలులో కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావు అధ్యక్షతన జరిగింది 25 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

నూతనసంవత్సరానికి కొమ్మూరి ఏసురత్నంగారిని అధ్యక్షుడుగనూ, కె. యన్. రంగనాయకులుగారిని కార్యదర్శిగనూ ఎన్నుకున్నారు.

యువకులు - విద్యార్థులు

మే 20, 21 తేదీలలో తెనాలితాలూకా యువజనసంఘ ప్రతినిధుల సమావేశం కామ్రేడ్ కొండపనేని రామారావు అధ్యక్షతను తెనాలి మార్కెట్‌పేటలోని యువజనసంఘ కార్యాలయంలో జరిగింది. ఆఫీసు హాలంతా సోవియట్, చైనా, యుద్ధచిత్రాలతోనూ, ప్రజా నాయకుల పటాలతోనూ అలంకరించబడింది.

సభాప్రారంభానికి ముందు వావులూరు బాలసంఘంవారు ఫాసిస్టు వ్యతిరేక గీతాలు పాడారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపైనా, నేడు దేశాన్ని ఆవరించిన ఆహారసంక్షోభంపైనా, తీర్మానాలు చేశారు. ప్రతి గ్రామసంఘమూ గ్రంథాలయాన్నీ, రాలింబానానూ, రాత్రిపాఠశాలనూ, బాలసంఘాన్నీ ప్రచారకదళాన్నీ ఏర్పాటుచేయాలని తీర్మానించారు. 1600 సభ్యత్వాన్ని చేకూర్చుటకు కూడా ప్రతినిధులు కోటా తీసికొన్నారు. జిల్లాయువజనసంఘాధ్యక్షులు కామ్రేడ్ మాదల వీరభద్రరావు విజ్ఞప్తిచేయగానే సంఘనిధికి గ్రామసంఘాలు ఈ నలభై రూపాయలూ, వ్యక్తులనుండి ఎనిమిది న్నర రూపాయలూ వసూలైంది. 21 వ తేదీ సాయంకాలం 150 మంది యువకులతో ఊరేగింపు జరిగింది. బస్‌స్టాండువద్ద బహిరంగసభ జరిగింది. పాటలూ, బుర్రకథా గొల్లసుద్దులు మొదలయిన వైజ్ఞానిక ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది

నూతనసంవత్సరానికి కామ్రేడ్ కొండపనేని రామారావును అధ్యక్షుడుగనూ, కామ్రేడ్ కావరనేని కోటేశ్వరరావును కార్యదర్శిగనూ ఎన్నుకున్నారు.

యువజన, విద్యార్థిదళాల ప్రచారం

కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన దివితాలూకా కొడూరులో ప్రచారక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడింది. 60 గురు యువకులూ, విద్యార్థులూ శిబిరంలో శిక్షణ తీసికొన్నారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలను గురించి, ఆహారసమస్య, ప్రజారక్షణదళాలను గురించి శిబిరంలో శిక్షణ యివ్వబడింది. రాజకీయ ప్రచారానికి పనికొచ్చే బుర్రకథ, పద్యాలూ, కోయవేషమూ, గొల్లసుద్దులూ, సోదీ, టముకు, బుడబుక్కల మొదలయిన చిత్ర విచిత్ర వేషాల్లో శిక్షణ యివ్వబడింది. "తిండికోసం" అనే నాటకం కూడా నేర్పబడింది.

శిక్షణ తీసికొన్నవారు 8 ప్రచారక దళాలుగా బయలుదేరి దివి, బందరు, గుడివాడ, కైకలూరు, గన్నవరం, బెజవాడ, నందిగామ తాలూకాల్లో ప్రచారం చేస్తున్నారు.

బందరుతాలూకా ప్రచారకదళం మే 14 వ తేదీనుండి 21 తేదీవరకు పెడన, గూడూరు, గుండేపల్లి, చేవెంద్ర, బంటుమిల్లి, పెందుర్రు, పాలంకాత గ్రామాల్లో సంచారం చేశారు. ప్రతి గ్రామంలోనూ సభలూ, బుర్రకథలూ, వేషాలూ ఏర్పాటు చేయబడ్డాయి. మొత్తం 7050 మంది ప్రజలు హాజరయ్యారు.

గన్నవరం తాలూకాలో సంచారం చేస్తున్న దళం వెల్దిపాడు, వేదమూరు, చినఓగిరాల గ్రామాలలో సభలూ, వేషాలూ, బుర్రకథలూ ఏర్పాటు చేశారు. మొత్తం 3100 మంది ప్రజలు హాజరయ్యారు.

నందిగామ తాలూకాదళం వీరులపాడులో సభజరిపి వేషాలు ప్రదర్శించారు. 400 మంది సభకు హాజరయ్యారు.

బెజవాడ తాలూకాదళంవారు కొండపల్లి ఫిర్కాలో ప్రచారంచేస్తూ రాయనపాడు, కొలూరు, మూలపాడు గ్రామాల్లో సభలూ, వేషాలూ ప్రదర్శించారు ఆకర్షణీయమైన వివిధపద్ధతులద్వారా ఫాసిస్టువ్యతిరేక ప్రచారం చేస్తున్న [illegible] దళసభ్యుల్ని ఏడుగురిని పోలీసులు అరెస్టుచేశారు.

కార్మికుల కష్టాలను అధికారులు గుర్తించుటలేదు

ఉయ్యూరు ఫ్యాక్టరీలో పనిరోజుల్లో పనిచేసేవారు సుమారు 1000 మంది. ఎల్లప్పుడూ పనిచేసేవారు 110 మంది ఎప్పుడూ పనిచేసేవారికైనా పనిరోజుల్లో ఒక జీతం, తక్కిన రోజుల్లో ఒకజీతం ఇస్తున్నారు. పదేళ్ళకి సంవత్సరాలనుంచి పనిచేస్తున్నా ఇంక్రిమెంట్లు లేవు. విమాన దండయాత్రలనుండి ప్రాణాలను రక్షించుకోవాటకి తగిన రక్షణ ఏర్పాట్లు యివా లేవు. భోజనం చేయడానికి, విశ్రాంతి తీసుకోడానికికూడా తగినఏర్పాట్లులేవు. దెబ్బలు తగిలినవారికి సరిగా నష్టపరిహారం ఇవ్వటంలేదు. నోటీసు యివ్వకుండా పనిలోనుంచి తీసివేయడం, హద్దూపద్దూ లేకుండా ఇష్టం వచ్చినట్లు జరిమానా వేయడం మామూలు. పనివారికి ప్రావిడెంటు ఫండు లేదు. సిక్కు లీవులు, ప్రివిలేజ్ లీవు, కాజువల్ లీవులను వారివ్వరు. పండుగలకు, మహమ్మదీయులకు వేరు వేరుగా పండుగ సెలవు లిస్తారు. కోఆపరేటివ్ స్టోర్సులో పనివారికి కూడా వాటా ఉన్నప్పటికీ దాని నిర్వహణలో వారికి సౌకర్యం కలిగించుకోనివ్వరు. వీటన్నిటికి తోడు రోజూ ఎవరో ఒకరికి బండబూతులు, దెబ్బలు తప్పవు.

యుద్ధ అలవెన్సు విషయంలో పనిరోజుల్లో ఇచ్చే జీతంమీద 25% ఇంక్రిమెంటిచ్చి, అదనంగా మూడు రూపాయలు అలవెన్సు ఇవ్వవలసిందని కోరారు. అందుకు మానేజరు మొదట్లో అంగీకరించి, రెండు రోజుల తరువాత ప్లేటు మార్చి ఏదో తనకు తోచిన [illegible] ఇస్తానన్నారు దానిమీద పనివారిలో ఆందోళన బయలుదేరింది.

పనివారిని ఇలాంటి దుర్భరపరిస్థితులనుండి కాపాడి, వారి న్యాయమైన హక్కుల్ని సాధించడానికి యూనియన్ ఏర్పడింది. దీనివల్ల తమకు కలుగగల ప్రయోజనాలను గుర్తించి పనివారిలో చాలమంది, ఎంతటి త్యాగానికయినా సిద్ధపడి తమ యూనియన్‌ని బలపరచుకోడానికి కృషిచేస్తున్నారు. ఈ ఐక్యసంఘటనను విచ్ఛిన్నంచేయడానికి ఫ్యాక్టరీ యజమానుల చేతుల్లోని [illegible] కార్మికవర్గ ద్రోహులు, కొందరు అన్నివిధాల ప్రయత్నిస్తున్నారు. ఈమధ్య ఫ్యాక్టరీ యజమానులు 15 రోజుల నోటీసుతో పదుగురిని [illegible] దానిమీద కార్మికులందరూ సమ్మెచేసి, వారిని మళ్ళీ పనిలోకి తీసుకొనేలా చేయడానికి సిద్ధపడ్డారు. యూనియన్ నాయకులు, సమ్మెవల్ల కలిగే ఫలితాలను వారికి నచ్చచెప్పారు.

యూనియన్‌ని అంగీకరించేలా చేయడానికి, ఆ ముగ్గురిని మళ్ళీ పనిలోకి తీసుకొనేలా చేయడానికి రాయబారాలు జరిగాయి. కాని, అవి యింతవరకు ఫలించలేదు. ఉయ్యూరు ఫ్యాక్టరీ పనివారందరూ, ఒక్కటైనా [illegible] యూనియన్‌లో చేరి, ఏకగ్రీవంగా తమ కోరికలను ప్రకటించిన మరుక్షణం లోనే అవి నెరవేరగలవు.

గుంతకల్‌లోకోషెడ్‌లో తీవ్రపరిస్థితులు

గుంతకల్ లోకోషెడ్డులోని కార్మికులు తమ కష్టాలు [illegible], వాటిని తీర్చడానికి ప్రయత్నించకుండా లోకోఫోర్మన్, డి. టి. యస్ పి. లు, కార్మికులను దూషిస్తూ, సస్పెండు చేస్తాం అంటూ బెదరించడం ప్రారంభించారు. బాధ్యతనెరుగని ఈ ప్రవర్తన ఫలితంగా కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరింది ఇందుకు తగినచర్య తీసుకోడానికి కూడా సిద్ధపడుతున్నారు. యూనియన్ నాయకులు గ్రూపుమీటింగుల ద్వారా, ఇప్పటి పరిస్థితుల్లో కార్మికుల కర్తవ్యాన్ని బోధించి, అలాంటి చర్యల నుండి మరలించారు.

మొన్న 13 వ తేదీ సాయంత్రం కామ్రేడ్ గోవిందుల అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. చాలమంది కార్మికుల ఇబ్బందుల గురించి లోకోషెడ్డులో జరిగే అన్యాయాలను గురించి ఉపన్యసించారు.

కార్మికులందరూ యూనియన్ కార్యకర్తనున్నా మోదించి సి. ఓ. పి. యస్. కి తమ కష్టాలను గురించి ఒక సమిష్టి మహజరు తయారుచేశారు. కార్మికుల కష్టాలను గురించి విచారణచేసేటప్పుడు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుకూడా ఉండాలనికూడా కోరారు ఈ అర్జీలను పై అధికారికి అందచేయమని లోకోఫోర్మన్‌కి ఇచ్చారు కాని, డి. టి. యస్. ఈ మహజరుని చూచి మండిపడుతూ షెడ్డుకు వచ్చి యీ అల్లరంతా యూనియన్ కార్యదర్శి మూలంగా వస్తూందనీ, సస్పెండుచేస్తానని బెదిరించారు. మహజరుమీద సంతకాలు పెట్టినవారందరినీకూడా బెదిరించారు. లోకో కార్మికులు అమర్యాద్యమైన సమావేశమయి యీ విక్టిమైజేషన్ నుండి తమ్ము రక్షించాలని సి. ఓ. పి. యస్. కు తంతినిచ్చారు.

రేపల్లె పంచాయితీ యూనియన్

కార్మికుల కష్టాలు

రేపల్లె పంచాయితీ యూనియన్‌లో 20 మంది కార్మికులున్నారు. వీరిలో 15 మంది నెల జీతాల పద్ధతిలో నియమింపబడ్డారు. 5 గురు చెత్త త్రోలు వారు కంట్రాక్టర్లచే నియమింపబడ్డారు. వీరందరికి పనిగంటలు నిర్ణయంలేదు రోజూ 10 గంటల పైగా పని చేయవలసి వస్తుంది. దొడ్లుచేసేపాకీవారికి దొడ్లుసంఖ్య నిర్ణయంలేదు. మొత్తంమీద కార్మికులందరు అక్టింగ్ పద్ధతిలోనే ఉంచబడ్డారు అధికారులు బండబూతులు తిట్టడం, మెడి తేసేసివేయడం జరుగుతూంది కొత్తగా వచ్చిన యిద్దరికి, ఒక్కొక్కరికి రు 8-0-0 లు చొ॥ నను. మిగతావారికి ఒక్కొక్కరికి 9-0-0 చొ॥ యిస్తున్నారు. యుద్ధ అలవెన్సు 6-8-0 ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించితే 5-0-0 ఇస్తున్నారు కార్మికులు జీతాలు చాలక అప్పులుచేశారు. ఇన్ని 14 ఇండ్లు తాకట్టులో వున్నాయి.

మే ఆరవ తేదీన కామ్రేడ్ ఆరెకొండ వెంకటసుబ్బయ్య వారితో సంబంధం పెట్టుకొని, కష్టాలన్నీ విని అవి పోగొట్టుకొనే పద్ధతులన్నియు వివరించారు వెంటనే వారు సంఘం స్థాపించుకున్నారు 15 మంది స్త్రీ పురుషులు సంఘంలో చేరారు.

★

అధికార మదాంధత

[illegible]దీవం ఆకోవిస్టేషన్ సమీపంలో రైలు గమ్మం పిల్లల్ని ఎవరో ఊడదీసి అక్కడే పారేసిపోయారు. ఆ మరునాడు పనికి పోతున్న ఇంజనీరింగు గ్యాంగు పనివారు వాటిని చూచి, వెంటనే చల్లిక పర్మిట్ ఇన్‌స్పెక్టరుకి తెలియజేశారు అ పెద్దమనిషి వెంటనే ఆ పనివారిని పోలీసులకు పప్పగించి, తనిఖీ చేయమన్నారు పోలీసు తనిఖీ అంటే ఏమిటో వేరే చెప్పనక్కరలేదు — లాఠీలతో తెగబాదారు. ఆ అమాయకులు మరునాడు దెబ్బలకు చికిత్స చేయించుకోడానికి ఆరోవి వర్గన దగ్గరకుపోతే, పి. డబ్ల్యు. ఇన్‌స్పెక్టరు సర్టిఫికేటు లేదు కాబట్టి, మందివ్వను పొమ్మన్నారట.

గ్యాంగుపనివారు తమ బాధ్యతను గుర్తించి పని చేసినందుకు ప్రతిఫలం లాఠీదెబ్బలు, మందుకనిపోతే— కొట్టించినవారిదగ్గరనుంచి సర్టిఫికేటు కావాలట. అధికార మదాంధతకు ఇంతకన్నా గొప్ప నిదర్శనం అక్కర్లేదు రైల్వేయూనియన్ వెంటనే ఈ విషయంలో కలుగజేసుకొని జిల్లా యింజనీరుకి, మెడికల్ ఆఫీసరుకి, తగినచర్య తీసుకోవలసిందని అపీలు చేసింది.

పెళ్ళికట్నాలు

క్రిలుచపాములలో శ్రీ వెల్లంకి వెంకయ్య చౌదరిగారు తన కుమారుడు బ్రహ్మయ్యగారి వివాహ సందర్భంలో కృష్ణాజిల్లా రైతుసంఘానికి 116-0-0 విరాళమిచ్చారు.

కృష్ణాజిల్లా తిరువూరులో కామేశ్వరస్వామి, శ్రీ ఏష్టయ్యగారల వివాహసందర్భంలో పార్టీకి 2-0-0, రైతుసంఘానికి 1-0-0, రాయలసీమ నిధికి 1-0-0 విరాళమిచ్చినారు. పెళ్ళి పెద్దలు 25-8-0 రాయలసీమ నిధికి రైతుసంఘానికి 0-8-0 ఇచ్చారు.

సూరవరంలో కె. నరసింహారావు పెళ్ళి సందర్భంలో రాయలసీమ నిధికి 3-0-0 విరాళమిచ్చారు.

గుంటూరుతాలూకా మెల్లెంపూడిలో శ్రీ అన్నపురెడ్డి నాగిరెడ్డిగారు తనవివాహసందర్భంలో గుంటూరు తాలూకా యువజన సంఘానికి 5-0-0, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కమిటీకి 5-0-0, గ్రామ యువజన, రైతుసంఘాలకు చెరి రెండురూపాయిలు విరాళాలు ఇచ్చారు. రాయలసీమ కరువునిధికి చందాలుప్రోగుచేసి రైతుసంఘంద్వారాపంపుతామని రైతులువాగ్దానంచేశారు.

కంతంరాజకొండూరులో లంకా వెంకటప్పయ్యగారి ద్వితీయ కుమార్తె వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి 5-0-0 విరాళ మిచ్చారు.

కైకలూరుతాలూకా పైడాకగ్రామంలో [illegible] వివాహ సందర్భంలో రాయలసీమ కరువునిధికి [illegible] విరాళాలిచ్చారు.

కే. [illegible] తాలూకా నల్లకోనలో వెంకటనరస [illegible] కమ్మల వివాహసందర్భంలో, వరుడు [illegible] పార్టీకి 5-0-0, గ్రామ యువజనసంఘానికి [illegible] ప్రజాశక్తికి 3-0-0, గ్రామరైతుసంఘానికి [illegible] వధువు గ్రామమహిళా సంఘానికి 3-0-0 [illegible] లిచ్చారు

బెజవాడ తాలూకా చిలుకలవారిగూడెంలో [illegible] సుబ్బారెడ్డి, పార్వతమ్మల వివాహసందర్భంలో [illegible] 25-0-0, రాయలసీమ కరువునిధికి 20-0-0 [illegible] లయింది.

రావి అనంతవరంలో కామ్రేడ్స్ గో[illegible] రామయ్యల వివాహ సందర్భంలో పార్టీకి 10-0-0 రాయలసీమ ఫండుకి 5-0-0, మహిళా సంఘానికి 10-0-0 ఇచ్చారు.

బొబ్బర్లంకలో కామ్రేడ్ తురిమెళ్ళ కోటిరత్నం [illegible] సోదరి వివాహసందర్భంలో సంతోషంతో పార్టీకి 1-0-0, రాయలసీమ కరువునిధికి 1-0-0 ఇచ్చారు.

మద్రాసురాష్ట్రట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రథమసమావేశం

మద్రాసురాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రథమ సమావేశం జూన్ 26, 27 తేదీలలో, కోయంబత్తూరులో జరుగుతుంది యూనియన్‌లన్నీ డెలిగేట్లను పంపాలని కార్యదర్శి, కోరుతున్నారు. వివరాలకు కార్యదర్శి, మ. రా. టి. సి., 2/3 అయ్యాబ్ ముదలివీధి, చింతాద్రిపేట, మద్రాసు కిరాయాలి.

యం. యస్. యం. పనివారలసంఘ కేంద్రకమిటీ సమావేశం

యం. యస్. యం. రైల్వేపనివారల కేంద్రకార్య నిర్వాహకవర్గ సమావేశం పెరంబూరు (మద్రాసు)లో మే 17, 18, 19 తేదీలలో జరిగింది. అన్నిబ్రాంచీల నుంచి ప్రతినిధులు వచ్చారు. అధిక ధరల అలవెన్సు కోసం రైల్వేపనివారలు జరిపిన ఆందోళన, ఢిల్లీలో జరిగిన అఖిల భారత రైల్వే పనివారల సమావేశం రైల్వేబోర్డుతో సంప్రదింపులు సాగించడానికి ఒక కమిటీని నియమించడం, రైల్వే అధికారులు యుద్ధ అలవెన్సు ఇవ్వ నిరాకరించడం — వీటన్నిటిని పరిశీలించి, ఈసమావేశం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక ఎడ్జుడికేటరుని నియమించాలని తీర్మానించింది. అన్ని బ్రాంచీలు, అన్నివిధాల ఈ తీర్మానాన్ని బలపరచాలని కార్యక్రమం ఇచ్చింది. తరువాత ప్రధాన కార్యదర్శి కె. యల్. నరసింహం రిపోర్టు చదివారు. యూనియన్ సభ్యత్వం 12,265 నుంచి 15,800 కి పెరిగింది. యూనియన్‌ని బలపర్తం చేయడానికి కార్యకర్తలు [illegible] వేసుకున్నారు. రైల్వేకార్మికుల కష్టాలను పరిశీలించి, రైల్వే ఏజంటుకి మెమోరాండం పంపడానికి ఒక [illegible] కమిటీని నియమించారు.

కుట్టుపనివారల సంఘాలు

తెనాలిలో శంకరలాల్ ఖాదీయా మిలిటరీ [illegible] కార్ఖానా వుంది. ఇందులో దాదాపు 200 మంది పని చేస్తున్నారు. యుద్ధానికి పూర్వం వీళ్ళకు [illegible] 0-2-0 రేటునే ఈ అధిక ధరల రోజుల్లో కూడా [illegible]న్నారు. రేటు పెంచి ఇకమీదట 0-3-0 చొప్పున ఇప్పించాలని ఈమధ్య పనివారందరూ సమ్మెచేశారు. కాని, ఫలితం దక్కలేదు. దానితో పనివారు యూనియన్ అవసరాన్ని గుర్తించారు. కామ్రేడ్ మహబూబ్ కృషి ఫలితంగా టైలర్ అబ్దుల్ కరీం అధ్యక్షతను కుట్టుపనివారు సభ జరిపారు అబ్దుల్‌కరీం అధ్యక్షుడుగాను, మహబూబ్ కార్యదర్శిగాను ఒకసంఘం ఏర్పడింది. 65 గురు సభ్యులుగ చేరారు.

[illegible]పూడిలో కూడా ఈమధ్యనే కుట్టుపనివారి సంఘం ఏర్పడింది. ఈసంఘ ప్రథమ సమావేశంలో, చిన్న కుట్టుపనివారికి ఏలాంటి అన్యాయం జరుగనీయమని హామీ ఇచ్చారు. 18 గ్గురు గల అడ్హాక్ కమిటీని నియమించారు.

★

కార్మికుల ఐక్యఆందోళన ఫలించకతీరదు

గూడూరులో రైల్వే ట్రాక్సుపోర్టు కాలు కూలీలు ఏప్రిల్ 26 వ తేదీనుండి చేస్తు దిన సమ్మె మే 10తో ముగిసింది. కూలీల కనీసకోర్కెలకు స్టేషన్ మాస్టరు అంగీకరించారు. 1000 మణుగుల బరువుకి ఇదివరకు 2-4-0 కూలీ ఇచ్చేవారు. ఈరేటు ఇప్పుడు 4 అణాలు పెరిగింది. ఇకమీదట రోజుకి 9 గంటలు మాత్రమే పని. రైటర్లు కూలీలను తమ స్వంతపనికి పంపకూడదని కూడా అంగీకరించారు. ఈ విజయాలవల్ల కలిగిన ఉత్సాహంతో కూలీలందరూ రైల్వే యూనియన్‌లో చేరడానికి అంగీకరించారు.

మునిసిపల్ పనివారల విజయం

కేంద్రప్రభుత్వం 6-8-0 యుద్ధఅలవెన్సు ప్రకటించినప్పటికీ, విశాఖపట్టణం మునిసిపల్ అధికారులు మునిసిపల్ పనివారికి 4-8-0 మాత్రమే యిస్తున్నారు. విశాఖపట్నంలో జీపిరప్రమాణ 202వుంది. కామ్రేడ్ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగాను, బంగారు పైడయ్య కార్యదర్శిగాను, మునిసిపల్ పనివారలసంఘం పనిచేస్తూంది. యుద్ధఅలవెన్సు హెచ్చుదలకోసం, మే 19 వ తేదీన సమ్మె జరిగింది. ఆనాటిసాయంత్రం 200 మంది పనివారంతో ఊరేగింపు బయలుదేరి చైర్మెన్‌గారింటికి వెళ్ళింది. కామ్రేడ్ వెంకటేశ్వర్లు, కామ్రేడ్ రామలింగయ్యగారు చైర్మెన్‌తో మాట్లాడానికి వెళ్ళితే పోలీసుల్ని పిలిపించి అరెస్టు చేస్తానని, నోరు మాట్లాడవద్దని దబాయించడం ప్రారంభించారు. అయినా పనివారు చెక్కుచెదరలేదు. చివరకు చైర్మెన్ దిగిరాక తప్పిందికాదు ప్రభుత్వం శాంక్షను చేయగానే 6-8-0 అలవెన్సు ఇస్తానని రాసిఇచ్చారు. అంతటితో తాత్కాలికంగా పనివారు సమ్మె అపుచేశారు.

నెల్లూరుజిల్లాలో కార్మికవిజయాలు

గూడూరులో 40 మంది బొగ్గుపనివారు ఈమధ్య సమ్మెచేశారు. దీని ఫలితంగా వాగను ఒకటికి కూలీ 1-2-0 నుంచి 1-8-0 కు పెరిగింది. వెంకటగిరిలో మన కామ్రేడ్సు కృషి ఫలితంగా చేనేత పారిశ్రామికులకు చీర 1 కి కూలి 1-0-0 హెచ్చించారు. నెల్లూరు మునిసిపల్ వర్కర్సుకి యుద్ధ అలవెన్సు నెలకు రూపాయి ఇవ్వాలని కౌన్సిల్ తీర్మానించింది. కోవూరు చేనేత పారిశ్రామికులు, ఆందోళన ఫలితంగా ఇప్పుడు ఎక్కువ కిరసనాయిలు పొందుతున్నారు.

వర్షాలుకురిసినా విత్తనాలకు గింజలు లేవు

రాయలసీమలో రాష్ట్ర రైతుసంఘాధ్యక్షుని పర్యటనం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు కడియాల గోపాలరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు :

భయంకర క్షామపరిస్థితులవల్లా, ఆహారపదార్థాల విపరీతమైన ధరలు పెరగటంవల్లా, రాయలసీమ వాసులు తల్లడిల్లిపోతున్నారు. అనంతపూర్ జిల్లాలో 11 [illegible] క్యాంపులున్నాయి. [illegible] క్యాంపుల్లో 50 వేలకు పైగా కూలీలు, రైతులు పనిచేస్తున్నారు.

(19వ తేదీ ఆంధ్రపత్రికలో శ్రీ రామ రాజగోపాల [illegible] 1 లక్ష కూలీలని వ్రాశారు. అది తప్పు) [illegible] ఒక్క ఉరవకొండ తాలూకాలోనే 8 క్యాంపుల్లో 25 వేలమంది పనిచేస్తున్నారు. [illegible] గడ [illegible] రాయాపురం, పాల్తూరు క్యాంపుల్ని [illegible] క్యాంపుల్లోనూ 28 వేలమంది ఉన్నారు. ఈ క్యాంపుల్లో పనిచేసే స్త్రీపురుషులు అనేక బాధలకు గురియౌతున్నారు. దాదాపు క్యాంపులో వర్కు ఏజంటు జులుం మహాజాస్తిగా ఉంది. ఈ ఏజంటును వెంటనే తొలగించకపోతే కూలీలు విపరీత నష్టాలకు గురికావాల్సి వస్తుంది.

[illegible] వేలమంది పనిచేస్తున్నారు. ఈ క్యాంపుల్లో మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసికో [illegible] లేదు. ఇందువల్ల కూలీలు అనేకబాధలకు గురియవుతున్నారు.

[illegible]లో 7200 మంది పనిచేస్తున్నారు. వీరికి [illegible] ఎండలో తలదాచుకోటానికైనా పందిళ్ళు [illegible] పనిముట్లకు పదునులేక కూలీలు తాము [illegible] పూర్తిచేయలేక పోతున్నారు. ఇందు వల్ల కూలీకూడా తగ్గిపోతుంది. పదును పెట్టించమని ఎన్నిసార్లు మొరపెట్టుకుంటున్నా వర్కు ఏజంట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ఫామిన్ కోడు ప్రకారం ఆదివారం సెలవివ్వాల్సి వున్నప్పటికీ మంగళవారం సెలవిస్తున్నారు. పంట మాసరింకెంటు కొన్నివారాలవరకు పిల్లలకి సెలవివ్వటం లేదు. కొంతమందికసలే ఇవ్వడంలేదు. ఆడెంటు ననుసరించి పప్పు మొదలగు సామగ్రిని ఇవ్వకుండా తగ్గించి యిస్తున్నారు. 14 సంవత్సరాల పిల్లవాళ్ళను కూడా పనిలో చేర్చుకోక వంటకాలకు పంపుతున్నారు.

వార్డ్ ఆఫీసరు వర్తనకూడా దారుణంగా ఉన్నాయి 12 వందలమంది కూలీలు తమ పనిని పూర్తిచేసికొని ధాన్యం కొలిచి చుకోటానికి పని ఆపితే - వార్డ్ ఆఫీసరు 12 వందల మందికీ అబ్సెంటుపూర్కు వేశాడు.

స్త్రీల సంగతి మరీ ఘోరంగావుంది. రోజల్లా పనిచేస్తే - చటాకు ధాన్యమూ, అర్థణా డబ్బులూ కూలీ ఇస్తారు పనిపిల్లలకు పాలకూ, నూనెకూ కలిపి ఒక్కకానీ యిస్తారు. ఇది ఏమూలకొస్తుందో ఆలోచించండి :

విత్తనాలకు గింజలు లేవు

ఈమధ్య వర్షాలు కురిశాయి. కాని, భూములు దున్ని విత్తనాలు వేసుకోటానికి రైతుల దగ్గర ఒక్కగింజ కూడా లేదు. వ్యాపారస్తులూ, షావుకార్లూ, ధాన్యాన్ని నిల్వచేశారుకాని రైతులయొక్క అవసరాన్ని గురించి ధరల్ని విపరీతంగా పెంచేశారు.

విత్తనాలకు ప్రభుత్వం పెట్టుబడి పెట్టడ మనేది మాత్రప్రాయంగా ఉండిపోయింది. ప్రభుత్వానికి అప్పులకోసం అర్జీలు పెట్టుకొంటే—డబ్బు చేరేసరికి కొన్ని నెలలు గడిచిపోతున్నాయి. ఈలోగా రైతుకు అదను పోతుంది.

వ్యవసాయ పనిముట్లకు కూడా ధరలు విపరీతంగా పెరగటంవల్ల రైతు కొనలేకపోతున్నారు. చేతులో రాగిడబ్బు కూడా లేకపోవటంవల్ల, కరువుతో కటకట లాడుతున్న రైతులు అల్లారుముద్దుగా పెంచుకొన్న ఎద్దుల్ని, సేద్యాని కవసరమైనప్పటికీ బెంగుటూరు కసాయి దుకాణానికి అమ్ముకుంటున్నారు.

రైతుసేవకుల కృషి

రాష్ట్ర రైతుసంఘం తరఫున 24 మంది వర్కర్లు కరువు క్యాంపులను జయప్రదంగా నడపటానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా యీవర్కర్ల సలహాలవల్ల పిటిసర్లయిచేసే బండ్లవాళ్ల కేవలం కాసుగ దృష్టితో కాకుండా తమ సోదరుల బాధలను తొలగించాలనే విశాలదృష్టితో కృషిచేస్తున్నారు.

ప్రభుత్వ కర్తవ్యం

ఈవిధంగా అనేకఅవస్థలకు పాల్పడుతున్న రాయలసీమవాసుల బ్రతుకు తెరువులకోసం ప్రభుత్వము యీక్రింది పనుల్ని వెంటనే చేయాలి.

(1) కూలీలకూ, పనిపిల్లలకూ మధ్యాహ్నం ఎండ తగలకుండా ఉండటానికి పాకలు వేయించాలి.

(2) స్త్రీ పురుషులకు సమాన కూలి యివ్వాలి.

(3) వ్యవసాయశాఖద్వారా సరసమైన ధరలకు వాయిదాలమీద తీర్చుకొనే పద్ధతిని విత్తనాలు సప్లయి చేయాలి.

(4) వ్యవసాయపనిముట్లనుకూడా సప్లయిచేయాలి.

(5) కరువుక్యాంపుల్లో పనిచేసే కూలీలకు ప్రస్తుత మిస్తున్న ముప్పావుశేరు ధాన్యాన్ని ఒకశేరుకు పెంచాలి.

(6) పనిముట్లకు పదును చేయించాలి.

(7) కరువుక్యాంపుల్లోని ఉద్యోగస్థులు కూలీలపై దౌర్జన్యం చలాయించకుండా శ్రద్ధగా పనిచేసేటట్టు జిల్లా అధికారులు ప్రయత్నించాలి.

మహిళాసంఘాలు

బ్రావట్లతాలూకా జూపూడి గ్రామంలో మే 18 వ తేదీన స్త్రీల సభ జరిగింది. సభకు రెండువందలమంది స్త్రీలు హాజరయ్యారు. కామ్రేడ్ మోటూరి ఉదయం మహిళాసంఘాల ఆవశ్యకతను గురించి ఉపన్యసించింది. "చైనా గెరిల్లా" బుర్రకథ చెప్పింది. 195 మంది సభ్యులుగా చేరారు. హింస [illegible] సభలకు [illegible] బలపరుస్తూ క్రొత్త సూచనలను తెలియపర్చే [illegible] అర్జిపై చాలమంది సంతకాలు చేశారు.

కృష్ణాజిల్లా వెల్దిపాడులో మే 16 వ తేదీన గ్రామ మహిళా సంఘంసమావేశమైంది. [illegible] శేషమ్మగారిని అధ్యక్షురాలుగనూ, కాట్రగడ్డ [illegible] శేషమ్మగారిని కార్యదర్శినిగనూ ఎన్నుకున్నారు.

17 వ తేదీనుంచి 10 మంది ఉత్సాహంగా బయలుదేరి హిందూలా సవరణను గురించిన [illegible] అనేకమందిచే సంతకాలుచేయించారు. రాయల [illegible] కరువునిధికి కోళ్ళూ, చొక్కాలు, యాభై రెండు రూపాయల మూడణాల డబ్బూ ఒకశేరు బియ్యము వసూలుచేశారు.

వీరులపాడు మహిళాసంఘం మే 18 వ తేదీన సమావేశమై కామ్రేడ్ [illegible] అధ్యక్షురాలుగనూ, కామ్రేడ్ వట్టికొండ శ్రీ [illegible] కార్యదర్శిగనూ ఎన్నుకున్నారు.

స్త్రీలకు ఉచితవిద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయించాలనీ ప్రసూతి వైద్యశాలలు విరివిగా స్థాపించాలనీ, హిందూలా సవరణలో కృష్ణాజిల్లా మహిళాసంఘంవారి సూచనల [illegible] ప్రభుత్వాన్ని [illegible] తీర్మానించారు.

దివితాలూకా నాదెళ్ళవారిపాలెం మహిళా సంఘం మే 24 వ తేదీన సమావేశమై [illegible] గారిని అధ్యక్షురాలుగనూ, వలసాని వెంకటసరసమ్మ గారిని కార్యదర్శిగనూ ఎన్నుకొన్నారు.

వంగంటాగర్లమూడి గ్రామ మహిళా సంఘం ఎన్నికలు ఏప్రిల్ 30 వ తేదీన జరిగాయి. శ్రీ పసుమర్తి సుందరమ్మ గారిని అధ్యక్షురాలుగనూ పరిశాల మాణిక్యమ్మగారిని కార్యదర్శినిగనూ ఎన్నుకున్నారు.

ఆకలిబాధకు ఆగలేక అన్నం దొంగిలిస్తున్నారు

విశాఖపట్నంలో ఆకలిబాధకు తాళలేక ప్రజలు అడివిడ్లమట్టూ తిరుగుతున్నారు. వరుకు లన్నిటికీ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కొద్దిరోజుల క్రిందట 400 మంది స్త్రీపురుషులు, మహమ్మదీయులు, స్త్రీలు, [illegible] కమ్యూనిస్టుల నాయకత్వాన తహశీల్దారు, [illegible] దగ్గరకు రాయబారం వెళ్ళారు. [illegible] వారు చౌకడిపో కొంచెంలోనే పెట్టిస్తామన్నారు. [illegible] రెండుమూడుసార్లు ఇలాగే వాగ్దానం చేశారు. కాని క్రియామాత్రం శూన్యం. గ్రామంలో పరిస్థితులు రోజురోజుకు విషమిస్తున్నాయి. ఆకలిబాధకు ఆగలేక అన్నం దొంగిలిస్తున్నారు. మే 24 వ తేదీన దేవకి శ్రీరాములు అనే షావుకారు ఇంట్లోకొరబడి అన్నం ఎత్తుకుపోయాడొక అన్నార్తుడు. వంటయింట్లోనే వెండిపళ్ళాలు. గ్లాసులూ ఉన్నాయి కాని వాటినిముట్టుకోలేదు. దొంగని పట్టుకున్నారు. మూడురోజులనుంచి అన్నంలేక కరువు తాళి ఆపని చేశాను కాని దొంగను గానని జవాబిచ్చాడు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే—వెంటనే అధికారులు చౌకడిపోలను ఏర్పాటు చేయాలి.

విశాఖపట్నంజిల్లా శ్రీకాకుళంలో ఒకే ఒక చౌకడిపో వుంది. అదిపోలో అమ్మేబియ్యం చాలక, మరోవైపు దొరక్క, ప్రజలు నానాయిక్కట్లుల పడుతున్నారు. ప్రజలు యిన్ని అవస్థలుపడుతున్నా — 24 వ తేదీన బియ్యం పర్తకు డొంకాయన దొంగదారిగా బియ్యపు బస్తాలను ఎగుమతి చేస్తున్నారు.

కమ్యూనిస్టు వాలంటీరు దొంగతనం కనిపెట్టారు. బియ్యం కొనివెళ్ళటానికి వీలులేదని అటకాయించారు. రూపాయికి 5 శేర్లచొప్పున ప్రజలకు బియ్యం అమ్మాలన్నారు. వర్తకునికి గత్యంతరం లేకపోయింది. వచ్చినవాళ్ళందరికీ బియ్యం సప్లయి చేశారు.

[illegible], [illegible], కొంతలకోస్తూరు, మొదలయిన ఏడు గ్రామాలనుంచి కిరసనాయిలు డిపోలు [illegible] చేయాలని తహశీల్దారుకు మహజర్లు పంపుకున్నారు. తాలూకా కమ్యూనిస్టు కమిటీ అర్గనైజరు కామ్రేడ్ [illegible] ద్వారా అప్పలనరసింహం తహశీల్దారు దగ్గరకు వెళ్ళి కేసను చెప్పాడు. 7 గ్రామాలకూ కిరసన్ లైసెన్సు యిచ్చారు.

తిరువూరు తాలూకాలో కరువు

తిరువూరు తాలూకా యావత్తూ చెరువులక్రింద సాగవుతుంది. గతసంవత్సరం వర్షాలు తక్కువగా ఉండుటవల్ల, చెరువులలో నీరు పెట్టక, చాలాచెరువులు ఎండిపోయాయి. అందువల్ల చెరువులక్రింద సాగుబడి తగ్గిపోయింది. వర్షం లేకపోవటంవల్ల మెట్టపైరులు కూడ సరిగా పండలేదు.

జొన్నలూ, వడ్లూ దొరక్క తాలూకాలో తిండి లోటు ఏర్పడింది. చాలమంది ప్రజలు చేయటానికి పనీ, తింటానికి తిండీ లేక అవస్థలు పడుతున్నారు. కొన్నికొన్నిచోట్ల క్వారీలలో రాయి తీస్తున్నారు. ముగ్గురు మనుష్యులు పగలల్లా కష్టపడితే ఒక్కగజం రాయితీస్తారు. గజంరాయికి అర్థరూపాయి కూలి యిస్తారు.

ధరలు విపరీతంగా పెరిగిపోయిన యీ రోజుల్లో యీ కూలి ఏమూలకొస్తుంది?

ఈ తాలూకాలో చౌకడిపోలుకూడా సరిగాలేవు. తాలూకామొత్తంమీద 2 చౌకడిపోలుమాత్రంఉన్నాయి. ఒకటి తిరువూరులోనూ, రెండవది గంపలగూడెంలోనూ వుంది. తిరువూరు డిపో పెంటోజులనుండి మూసేవుంది. చౌకడిపోలుకూడా లేవికారణంచేత జొన్నలు దొరక్క ఊరూరా తిరుగుతున్న కూలీలను మేము ప్రత్యక్షంగా చూశాం. ఒక పూటవుండి, ఒక పూటలేక ఎన్నో బీదకుటుంబాలు పస్తులు పడుంటున్నాయి.

కృష్ణాజిల్లా రైతుసంఘం తరఫున పలుగురు వర్కర్లు తిరువూరుతాలూకాలో పనిచేస్తున్నారు. డిపోలను స్థాపించటానికీ, చెరువుల మరమ్మతుకూ, కిరసనాయిల్ అందరికీ అందుబాటులో వుండేటట్లు చేయుటకూ, యీ వర్కర్లు స్థానికవర్కర్ల సహాయంతో ప్రయత్నిస్తున్నారు.

వెంటనే అధికారులు యీ క్రిందికోర్కెల్ని నెరవేర్చాలి.

1. ప్రతి గ్రామానికి అందుబాటులో ఉండేటట్లు చౌకడిపోలు ఏర్పాటుచేయాలి. జొన్నలూ, వడ్లు సప్లయి చేయించాలి.

2. చెరువుల్ని మరమ్మతు చేయించాలి.

ఈ కోర్కెల్ని నెరవేర్చకపోతే తాలూకాలో తీవ్ర పరిస్థితులు ఏర్పడతాయి — అని కృష్ణాజిల్లారైతుసంఘ కార్యవర్గసభ్యులు కాలాది రామకోటయ్యగారు వ్రాస్తున్నారు.

గుంటూరు జ్యూట్‌మిల్లు కార్మికుల ఆందోళన

"చౌకడిపోలను పెట్టాలి", "ఆహారపదార్థాల ధరలను తగ్గించాలి." "బాకీలమీద పన్ను వేసి అప్పైకాల్స్ చౌకడిపోలకు వినియోగించాలి." అనే కోర్కెల్ని తెలియజేయుటంకోసం మే 21 వ తేదీన గుంటూరు జూట్‌మిల్లు కార్మికులు 400 మంది పెద్దఊరేగింపుతో [illegible] నాయకత్వాన [illegible] డివిజనల్ ఆఫీసరువద్దకు రాయబారం వెళ్ళారు. ఆహారపదార్థాలు దొరక్క తాము పడుతున్న యిబ్బందుల్ని చెప్పుకున్నారు. కలెక్టరు సాధ్యమైనంత త్వరలో చౌకడిపోలను ఏర్పాటు చేయిస్తానన్నాడు.

బందరులో రేషను కార్డులు సరిగా యివ్వటంలేదు

బందరులో రేషన్‌కార్డులు అందరికీ సప్లయి చేయటంలేదు. బహుకొద్దిమందికి మాత్రమే యిస్తున్నారు. రేషన్‌కార్డుల్ని అందరికీ సప్లయి చేయించమని వందమంది కూలీలు తహశీల్దారు దగ్గరకు రాయబారం వెళ్ళారు. తహశీల్దారు కస్సుబుస్సుమని కేకలు వేయటంతప్ప కార్మికుల గోడు వినిపించుకోలేదు. పైపెచ్చు యికముందు ఇలాంటి రాయబారాలు జరిపితే మర్యాద దక్కదనికూడా హెచ్చరించాడు.

రైల్వేకార్మికుల ఆందోళన

చినగంజాం - ఉలవపాడు స్టేషన్లమధ్యగల రైల్వే పనివారల ఆందోళనా ఫలితంగా - గూడ్సు బండిలోని ఒక భాగములో ఆహార సామగ్రిని అమ్మటానికి అధికారులు ఏర్పాటుచేశారు. కాని ఆహారసామగ్రి చాలినంత సప్లయి అవటంలేదు. రేషనుకార్డులు లేకపోవటంచే చాలమంది కార్మికులకు సరుకు దొరక్కుండాపోతోంది. పైపెచ్చు సప్లయం ధరలు స్థానిక ధరలకంటే ఎక్కువగా ఉన్నాయి.

కాబట్టి వెంటనే అధికారులు ఒంగోలు స్టేషనులో చౌకడిపోను ఏర్పాటుచేసి సక్రమమైన ధరలకు సరుకు అందువల్ల [illegible] రైల్వే పనివారలు ఆందోళన చేస్తున్నారు.

★ వినాశకాలే విపరీతబుద్ధి

— కామ్రేడ్ వి. శ్రీకృష్ణ

"గొర్రెపులదాక, అల్లుని ఆలకి, పెండ్లాంపదక—[illegible] ఒకసారి తప్పిపడితే పైన పోలీస్ సలీసతో హాజరయ్యాడు అప్పులవాడు" అనే సామెతవుంది. నేడు మన దేశాన్నిగూడా యీ యిక్కట్టులే యెదుర్కొన్నాయి. ఫాసిస్టుదాడిని ప్రతిఘటించలేక బర్మా మళయాలనుంచి పారివచ్చిన ప్రభుత్వం పైనెక్కి కూర్చుంది. దేశరక్షణకై సర్వశక్తుల సమకూర్చగల జాతీయనాయకులు జైళ్ళలో వున్నారు. ప్రాణాలొడ్డి ఫాసిస్టుల నెదిరించి మాతృదేశాన్ని కాపాడగల దేశభక్తులలో నిరుత్సాహం నిస్పృహ వ్యాపిస్తోంది. ఆహార సంక్షోభం అధికమైనకొద్దీ అసంతృప్తి పొందుతున్న ప్రజలు పంచమాంగదళ ప్రచారంతో [illegible] పట్టుతున్నారు. దొరికిన అవకాశాన్నల్లా దేశవతనానికి ఉపయోగించ జూస్తున్న మాతృద్రోహులు మరో అవకాశాని కెదురు చూస్తున్నారు. సమయంకొరకు సరిహద్దున పొంచికూర్చున్నాయి ఫాసిస్టు మూకలు. ఇంతకంటే విషమస్థితి వేరొకటి ఉంటుందా ?

ప్రజాద్రోహులకు ప్రతిఫలం

ప్రపంచ పరిస్థితులు గూడా నానాటికి ప్రమాద కరంగా పరిణమిస్తున్నాయి. ప్రపంచంలో ప్రజాతంత్రం నామరూపాలులేకుండా నాశనం చేయాలనే పాశవిక ప్రయత్నాలకు తోడు, గత్యంతరంలేక మిత్రమండలిమీద విరుగబడిన ఫాసిస్టు విద్రోహులు కుట్రలు సాగించారు. సోవియట్ విజయాలతో - మిత్రమండలి విజయాలతో — యీ సామ్రాజ్యవాద విద్రోహుల్లో సంచలనం బయలుదేరింది. కాని, గత పది సంవత్సరాల్నుంచీ ఫాసిస్టు కుట్ర ప్రత్యక్షంగా చూచిన ప్రపంచ ప్రజలు యిప్పుడుగూడ సహించి కూర్చునేంత అసమర్థులుగాలేరు. దేశద్రోహి డార్లన్‌తో దురాలోచనలు తలపెడితే తుదకు తలవంపు లయింది. [illegible] సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో సోవియట్ రష్యాపై అపోహలు కల్పించ జూచిన అమెరికన్ రాయబారికి అవమానం జరిగింది. పోలెండు పత [illegible] పోలిష్ విద్రోహులు, సోవియట్‌పై నాజీలు మోపిన నిందలకు వంతపాడితే [illegible] జరిగింది. ఈ విద్రోహుల ప్రయత్నాలన్నీ విఫలమౌతున్నంత మాత్రాన ప్రమాదం తప్పి పోయిందనుకోరాదు. ప్రపంచ ప్రజలు సామ్రాజ్యవాదుల కుట్రల్ని కూల్చివేస్తున్నా, యుద్ధంలో సత్వర విజయాన్ని చేకూర్చగల రెండోరంగం, భారత సమస్య విషయంలో లొంగదీయగల శక్తి, ఇంకా [illegible]. ప్రపంచ ప్రజాశక్తులన్నీ సంఘటితపడితేనే యిది సాధ్యమవుతుంది. అదీ యెంతో దూరంలోలేదు. బ్రిటన్‌లో లేబర్ కమ్యూనిస్టు కలయికకై జరుగుతున్న కృషే దీనికి ప్రాతిపదిక. ఈ ఉభయ పక్షాల ఐక్య ఒత్తిడికి ప్రభుత్వ వర్గం పాదాక్రాంతం కావాలి. ప్రజలు పొందుతూన్న [illegible] కుట్రదారులంతా కలవరపడుతున్నారు. రెండో రంగానికి; భారత సమస్యా పరిష్కారానికీ; ఆటంకాలు కల్పిస్తున్న ఈ విద్రోహులే విప్లవశక్తులపై విష ప్రచారానికిగూడా తలబడ్డారు.

కమ్యూనిస్టులపై కన్నెర్ర

బర్మా మలయాల్లో ప్రజలకు దూరమై ఫాసిస్టులకు వెన్నుజూపిన ప్రభుత్వం దేశాన్ని రక్షించగల వంటూ భారత ప్రజలను బుజ్జగించ జూస్తోంది. పోదర ప్రజల స్థితిగతులు కళ్ళారచూచిన భారత ప్రజలు యీసవతితల్లి సంరక్షణకు సంతృప్తిపడేంత అవివేకులుకారు. ప్రజల సహకారం లేకుండా, ప్రభుత్వమే ఫాసిస్టుల బారినుండి కాపాడుకుందనే నమ్మకమే భారతీయులకిలేదు. అందువల్లనే ప్రభుత్వంఅన్ని వర్గాలకూ దూరమైపోతూంది. మనలో మనకు విభేదాల్తో, పతనం పొందుతూన్న ప్రభుత్వానికి ప్రాణం పోస్తున్నాం. ఐక్యత సాధిస్తామనుకుంటున్న సమయంలోనే అరెస్టులతో అరాచకాన్ని రెచ్చగొట్టింది ప్రభుత్వం. ఆ దెబ్బతో జాతీయోద్యమం ఛిన్నాభిన్నమయింది. అప్పటినుండీ ఎడతెగని కృషిచేస్తే, దానికి గాంధీజీ ఉత్తర ప్రత్యుత్తరాలు తోడయితే, నేటికి కొంతవరకూ కుదుటబడే దశకు వచ్చాయి. చిక్కిన అవకాశాన్నల్లా అరాచకచర్యలను ప్రోత్సహించటానికి ఉపయోగింపజూస్తున్న పంచమాంగదళం దేశభక్తులకు దూరమైపోతోంది. దేశభక్తులు సంఘటితపడినకొద్దీ తమ బ్రతుకుతెరువులు బయటపడుతున్నాయి. ప్రపంచ ప్రజాసంఘటన ఫాసిస్టు విద్రోహుల నెలా కలవరపెట్టిందో, భారత జాతీయోద్యమ సంఘటన పంచమాంగదళాన్ని అలా కలవరపెడుతోంది. ఈ సంఘటనకు సర్వశక్తులను వినియోగిస్తున్న కమ్యూనిస్టులపై కన్ను కుట్టింది.

వళ్ళు తెలియని పనులు

ఉన్మాదంతో వొళ్ళు తెలియని పనులు ప్రారంభించారు. భారత ప్రజలూ - ప్రపంచ ప్రజలూ యిలా సంఘటితపడటంతో ప్రజాద్రోహుల భవిష్యత్తు చీకటి మయమైపోతుంది. [illegible] కన్నూమిన్నూ గానక కమ్యూనిస్టులపై కత్తి దూస్తున్నారు. బెంగాల్లో కమ్యూనిస్టు యువకుని కత్తితో పొడిచి చంపింది కసాయి మూకలే. [illegible] పార్టీ ఆఫీస్‌పై బాంబువేసింది పంచమాంగ దళమే. కయ్యూరు వీరులగన్న కేరళరాష్ట్రంలో—కమ్యూనిస్టుపార్టీని కంటిలో పాపగా కాపాడుతుంటున్న కేరళరాష్ట్రంలో—కామ్రేడ్ జోషీకి నల్లజండాలు చూపి తమ చేతగానితనాన్ని బట్టబయలు చేసుకున్నారు. ఆంధ్రదేశంలోగూడా అక్కడక్కడ అలజడి సాగించారు. గుంటూరుజిల్లాకమిటీకార్యదర్శి కామ్రేడ్ బసవపున్నయ్య బహిరంగసభలో ఉపన్యసిస్తుంటే పశుబల ప్రయోగంతో అల్లరి చేయజూచి అవమానం పొందారు. తెనాలిలో జరిగిన అభ్యుదయ రచయితల మహాసభలో విచ్ఛిన్న ప్రయత్నాలు చేసి విఫలం పొందారు. అన్నిటికన్నా అవమానకరమయింది— యిటీవల కృష్ణాజిల్లా రైతుమహాసభలో జరిగిన చిలిపిపట్టం. నాలుగువేలమంది నగర సంకీర్తన జరుపుతుంటే, నలభైమంది నల్లజండాల్తో దిష్టిబొమ్మల్లాగా తయారయ్యారు. కామ్రేడ్ రాజేశ్వరరావుపై క్రర విసిరినందుకు కావలసినన్ని ముట్టి కాళ్ళకు బుద్ధిచెప్పారు. దినదినాభివృద్ధి పొందుతోన్న ప్రజా ఉద్యమాలను విచ్ఛిన్నం చేయటం యీ విద్రోహుల వశమా ? 3 లక్షల సభ్యత్వంగల అఖిల భారత రైతుసంఘానికి నాయకుడైన స్వామీజీ నవమాన పరచేది యీ చవటలేనా ? 15000 మంది ప్రేక్షకుల్లో ఉద్రేక పూరితమైన ఉపన్యాసమిస్తుంటే, రైతు ఉద్యమ విచ్ఛేదకులను విమర్శిస్తుంటే, [illegible] ప్రజాసేవకుల నెదిరించినా [illegible] జరిగిన పరాభవాన్ని [illegible] కోవాలి.

ప్రజాశక్తుల [illegible]

బెంగాల్‌లో కాబూరా సెంట్రల్ [illegible] విసిరితే అయినట జరిగిన అవమాన [illegible] దంతో అపనికి పూనుకున్న వీరు [illegible] పవిత్ర భారతభూమిలో తప్పబుట్టిన [illegible] విసిరినంతమాత్రాన గాంధీజీ [illegible] హాని కలిగిందా ? ఈ అవినీతి [illegible] ధ్యమం కుంటుపడిందా ? ఆ ద్రోహులు [illegible] నాయకులు జైళ్ళలోవుంటే, జాతీయ [illegible] కాపాడి నాయకుల విడుదలకై నిరంతర [illegible] కమ్యూనిస్టులపై కుట్రలు సాగించారు. [illegible] లకో చింతకాయలరాలవు. దేశానికి [illegible] చేయోదుల నెదిరించగలదీ దేశద్రోహు [illegible] రైతులై, కూలీల్లో కూలీలై, వారి [illegible] నివారణకై కృషిచేస్తూ ప్రజాసేవ [illegible] వేసుకు పోతున్న ప్రజాసేవకుల నెదిరి [illegible] లకు దూరమైన ఏకాకులా ; సోవియట్ [illegible] అడుగుజాడలను అనుసరిస్తున్న కమ్యూ [illegible] కత్తిగట్టేది ఫాసిస్టుల పాదసేవ చేస్తున్న [illegible] గదళమా ;

ఉన్మాదంలో వొళ్ళు తెలియక వీరెంత [illegible] చినా, భవిష్యత్తు మాదనే విశ్వాసం [illegible] చరిత్ర యిదే చెప్పుతోంది.

4 లక్షల సభ్యత్వంగల కార్మికోద్యమం [illegible] అండగావుంది: 3 లక్షల సభ్యత్వం గల [illegible] మా వెనుకనేవుంది. విద్యార్థి, యువజన, [illegible] ఉద్యమాలు మాకెంతో బలం చేకూరుస్తున్నాయి. అన్నిటికన్నా చెప్పుకోదగ్గ విషయం—[illegible] భక్తులంతా మా త్యాగదీక్షనూ, దేశభక్తిని [illegible] మావైపే మొగ్గుతున్నారు. ఈ ప్రవాహాన్ని [illegible] గలిగేది దేశాన్ని పరులకమ్మజూచే పంచమాంగదళమా ?

హెచ్చరిక !

ఫాసిస్టు కుట్రదారులు ప్రపంచ మొత్తంగా [illegible] రేగుతుంటే చూస్తూ కూర్చోవటం ప్రమాదకర మౌతుంది. ప్రజాసేవకులంతా మేల్కోవాలి. కమ్యూనిస్టులపై యీ దాడి ప్రజాఉద్యమాలపై దాడి; భారత జాతీయోద్యమంపై దాడి; జాతీయశక్తుల [illegible] పరచి, జాతీయనాయకుల విడిపించుకుని, జాతీయ ప్రభుత్వాన్ని సాధించి, ఫాసిస్టులనెదిరించి [illegible] జగత్తును, స్వతంత్రభారత్‌ను, పొందగల [illegible] లపై దాడి. ఒకవైపు ప్రభుత్వం నిర్బంధవిధానాన్ని నిరంకుశంగా ప్రయోగిస్తుంటే, మరోవైపు పంచమాంగదళం మొండితనంగా ప్రవర్తిస్తోంది. దేశభక్తులంతా ఈ అడకత్తెరనుండి బయటపడే ప్రయత్నం చేయకుంటే అర్థశతాబ్దంనుండి అభిమానంతో పోషించుకుంటూవచ్చిన జాతీయోద్యమాన్ని ఈనగాచి నక్కలపాలు చేసినవారమవుతాం.

ఆగస్టు అరెస్టుల్తో చెలరేగిన అరాచకోద్యమంపై ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధ విధానంతో నలువైపులా నిస్పృహ వ్యాపిస్తోంది. ఆగస్టు తరువాత సిద్ధాంత విభేదాల్తో సాగించబడ్డ ప్రత్యర్థి సంస్థలను రాజకీయాల్తో సంబంధంలేని సంస్థలుగా ప్రదర్శిస్తున్నారు. రాజకీయ చైతన్యం పొందుచున్న ప్రజా సామాన్యాన్ని రాజకీయాల్నుండి దూరంచేసి దేశ పతనానికి దారితీయటానికి మరో అవకాశం కలిగిందని తిరిగి ప్రవేశిస్తోంది పంచమాంగ దళం. పైగా మహాసభల్లో, ఉపన్యాస పోటీల్లో, అవకాశం కలిగించుకొని సోవియట్ వ్యతిరేక ప్రచారం, ఫాసిస్టు అనుకూలప్రచారం సాగించారు.

దేశభక్తుల్లారా ! గాదెకింది పందికొక్కుల్ని గమనించండి. ప్రమాదం పైన బడుతోంది. ప్రపంచ మొత్తంగా విద్రోహుల విషప్రయత్నాలు చెలరేగుతున్నాయి. వెంటనే కార్యాచరణకు పూనుకోవాలి. ప్రజా ఉద్యమాల సంఘటిత పరచాలి; ఆహార సమస్యను పరిష్కరించాలి; కరువునివారణకై కృషి చేయాలి; స్వయంనిర్ణయసూత్రాన్నంగీకరించి జాతీయ ఐక్యత సాధించాలి; నాయకుల విడిపించుకుని జాతీయప్రభుత్వం గుంజుకోవాలి; ఫాసిస్టుకుట్రలభగ్నం చేసి మానవజాతిని కాపాడాలి.

ఆహార అధికోత్పత్తికి కొన్ని ముఖ్యసూచనలు

— కామ్రేడ్ ముక్కామల నాగభూషణం

ఆహార పంటలను అధికంగా పండించడానికి మంచి ఎరువులువేసి భూములను బలపరచడమూ, భూమికి తగినవీ, ఎక్కువగా పండేవీ, అయిన విత్తనాలు వేయడమూ మంచి పద్ధతులు. ఈ పద్ధతులే కాకుండా ఆహార పదార్థాల అధికోత్పత్తి కొరకు విరివిగా కూరగాయలను పండించడమూ, పశువులను బాగా మేపి ఎక్కువ పాలను సంపాదించడమూ, మేకలూ, గొర్రెలూ, కోళ్లు, బాతులనూ విరివిగా పెంచి మాంసాన్ని, గ్రుడ్లనూ ఎక్కువగా ఉత్పత్తి చేయడమూ కూడా చాలా అవుసరం. ఈ కార్యక్రమాన్ని ప్రతిరైతూ అవలంబిస్తే మంచి ఫలితాన్ని పొందనూవచ్చు. ఆహార పదార్థాల కొరతను పూడ్చుట ద్వారా ఆహారసమస్యను పరిష్కరించనూ వచ్చు.

కూరగాయలు

సామాన్యంగా ప్రతి రైతుకూడా కూరగాయల్ని పండించడంలో అశ్రద్ధ చూపుతాడు. మంచి వసతిగల చోట్లు వున్నప్పటికీ కూరగాయలు పెట్టడు. తన కుటుంబానికి కావలసిన కూరలనుకూడా ఇతర చోట్లనుండి కొనడానికి ప్రయత్నిస్తాడు. ఈ అశ్రద్ధ పోగొట్టుకోవాలి. ప్రతి ఖాళీ స్థలంలోనూ, వాముల దొడ్లలోనూ, నారుమడులలోనూ, మాగాని గట్ల మీదనూ, దొంకలు, పోరంబోకులలోనూ, విరివిగా కూరగాయల్ని పండించాలి. మాగానిగట్లమీద బెండ, గోరుచిక్కుడు, అరటి, బొప్పాయికాయలూ బాగా పండుతయి. పెద్దగట్లమీదా, దిబ్బలమీదా సొర, గుమ్మడి, బీర మొదలయిన కూరగాయలనూ; కంద, పెండలం, చిలగడదుంప, మొదలయిన దుంప కూరలనూ విశేషంగా పండించవచ్చు. పూరియిండ్లకు, పందిళ్ళకూ, దడులకూ, పందిరిచిక్కుడూ, సొర, మొదలయిన పాదులను పెట్టవచ్చు. నీళ్ల ఎక్కువగా వాడుకునే స్థలాలలో అరటి, రామములగ, కాకర, పొట్లకాయలను పండించవచ్చు. పి. డబ్ల్యు. డి. పోరంబోకులు, కాలవకట్టలమీదనూ, ఖాళీ పంచాయతీ అడవులలోనూ, ఎకరాల కొలదీ తోటలు వేయవచ్చు. ముఖ్యంగా ఎక్కువగా నీరు లభ్యమయ్యే ప్రతిచోటా విరివిగా తోటలనువేసి, కూరగాయలను పండించాలి. పాదులు పెట్టడంలో కూడా నేలను బాగా బలపర్చి మంచి విత్తనాలను వేయాలి.

పాలు

పశువులను మేపడంలో మనం చాలా అశ్రద్ధ చేస్తున్నాం. ప్రపంచం మొత్తంమీద 69 కోట్ల పశువులుంటే, అందులో సక్క మన దేశంలోనే 22 కోట్ల పశువులున్నాయి. కాని, ఇతర దేశాలలో లభ్యమయ్యే పాలకంటే మన దేశంలో దొరికే పాలు చాల తక్కువ. హాలెండు, రష్యా, మొదలయిన దేశాలలో ఆవు 1కి సాలుకు 4460 పౌనుల పాలు ఇస్తూంటే, మన దేశంలో ఆవు 1కి సాలుకు 525 పౌనులకంటె ఎక్కువ ఇవ్వడంలేదు. అలాగే గేదెలు కూడాను. హాలెండు దేశంలో గేదె రోజు 1కి 12 సేర్లవరకు పాలిస్తయి. మన దేశంలో గేదె 1కి రోజుకు 4 సేర్లపైన యివ్వడం చాలా కష్టం. ఏందువల్ల ? మంచి జాతి పశువుల్ని వృద్ధిచేయకపోవడం, పశు వైద్యం తగినంతగా లేకపోవడం, తగిన మీటి వసతులు లేకపోవడం కారణాలైన వ్యక్తికీ, రైతుల అశ్రద్ధకూడా చాలా వున్నది. వున్నపశువులనైనా సరిగా మేపరు. పొర్లేటప్పుడు మంచి ఆబోతులనూ, దున్నలనూ వుపయోగించరు. అందుచేత పాడి విపరీతంగా తగ్గిపోతోంది. దీనిని వృద్ధిచేయడానికి బాగా కృషి చేయాలి. మాలగేదెల, ఢిల్లీగేదెల జాతుల్ని ఎక్కువచేయాలి. మనిషికి వున్నది పుష్టి, పశువుకు తిన్నది పుష్టి, అందుచేత పశువును బాగా మేపాలి. సాధారణంగా మీటిమేత, లంకమేత, పశువులకు మంచిబలం. అవి లేనిచోట్ల తవుడు, చిట్టు, తెలగపిండి (నూపుల పిండి) వులవలు మొదలయిన దాణాలు పెడితే బాగా పాలిస్తయి. అవికూడా సంపాదించలేనివారు వేరుశనగపిండి, పత్తివిత్తులు వేయాలి. వేరుశనగ పిండి, కుడితిలోగాని, నానబెట్టి దాణాగాగాని, వుపయోగించవచ్చు. వడ్లనియ్యాపుగాకు గింజలు సాధారణంగా పూరికే పారవేస్తారు. కాని అవికూడా పశువులకు సంచిబలాన్నిస్తయి. పుగాకు (మిగతా 8 వ పేజీలో)

యుద్ధ సమీక్ష

★ విశాలమైన, జాతీయ అంతర్జాతీయ ఐక్యతకే
★ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ రద్దు

సోవియటు యుద్ధ రంగంలో చెప్పదగ్గ మార్పేమీ జరగలేదు. డానెట్జులో, లిసిచాన్స్కు వద్ద జర్మన్లు గావించిన తిరుగుదాడి విఫలమయింది. సెవాస్క (ఓరెల్‌కు నైరుతిగా 90 మైళ్ళు) వద్ద జర్మను సైన్యాలకు తగిన బుద్ధిచెప్పింది రెడ్‌ఆర్మీ. క్యూబాన్‌లో కూడా, రెడ్‌ఆర్మీ స్థానిక విజయాలను సంపాదించుతూనే వుంది.

రష్యా-జర్మనీ రంగంలో 80 లక్షల సైన్యం అయత్తమై యుద్ధానికి సిద్ధంగా ఉన్నదని ఒకవార్త "ప్రస్తుత స్థితి ఇలాగే వుండదు. ఏక్షణంలోనైనా యుద్ధం తీవ్రంగా వచ్చు" నంటూ రెడ్‌స్టార్ హెచ్చరింపతోంది.

పసిఫిక్ రంగం చూద్దాం. అట్టూదీవులలో అమెరికన్ విజయయాత్ర సాగుతోంది. చైనాలో, జపాన్ మరొక దండయాత్ర ప్రారంభించింది అరుదివిజన్లతో యాంగిట్సీ నదీతీరాన ముందుకు కదిలింది చుంగ్‌కింగ్‌కు ప్రమాదం కల్గించడం, రామన్న పంటలను నాశనం గావించి, ఆహారపక్షోభం అధికం చేయడమే జపాను ఈ దాడి ఉద్దేశంగా కన్పించుతుంది ఈ దాడికి ప్రతిదాడి గావించుతూ, చైనా ఒంటరిగా ధైర్యంగా ఎదుర్కొంటుంది.

న్యూగినీకి ఉత్తరంగా 2½ లక్షల సైన్యాన్ని కేంద్రీకరించి జపాను దండయాత్రకు సిద్ధంగా వుందని ప్రధానమంత్రి ఫోర్డు (ఆస్ట్రేలియా) తెలియజేస్తున్నాడు.

ఇట్టి పరిస్థితులలో ప్రపంచ దృష్టి అంతా, చర్చిల్-రూజ్‌వెల్టు గుసగుసలమీద - జీరో - డీగాల్ చర్చలమీద, స్టాలిన్-రూజ్‌వెల్టు రాయబారాలమీద, కేంద్రీకరింపబడింది. ఇకపిమ్మట జరిగేదేమిటి? - అని నిరీక్షించుతోంది ప్రపంచం.

చర్చిల్ రూజ్‌వెల్టుల సంభాషణలగురించి, "సంపూర్ణమయిన ఒడంబడిక జరిగింది" అంటూ అధికార ప్రకటన తప్ప మరేమీ వివరాలు తెలియరాలేదు.

ఆఫ్రికా యుద్ధం ముగియడంతో, అంతిమ యుద్ధం ప్రారంభమయింది. రెండవరంగం ఖాయమే. కాని, ఎప్పుడు? "సాధ్యమైనంత త్వరలో" అనే సందిగ్ధ ప్రకటనలు అంతమొందుతాయా? ఏప్రాతిపదికపై యూరప్‌పై దండయాత్ర జరుగుతుంది? పశ్చిమ ఖండంలో దండయాత్రతోపాటు, ప్రాచ్య రంగంలో జపానుపై దాడికూడా జరుగుతుందా? అన్న ప్రశ్నలే ప్రజలను కల్లోలపరుస్తున్నాయి

యూరప్‌పై దండయాత్రతోపాటు, జపానుపై దండయాత్ర సాగించాలని, అమెరికా పత్రికా ప్రపంచమంతా గోలచేస్తుంది. భారతసమస్యా పరిష్కారానికి పూనుకోండని ప్రపంచమంతా ఘోషించుతోంది. కాని, చర్చిల్ ఈడెన్ల ప్రకటనలు, ప్రజావాంఛను సంతృప్తి పరిచేటట్లుగా లేవు

చర్చిల్-ఈడెన్‌ల ప్రసంగాలు

బ్రిటిషు-అమెరికను విమానాలు రాత్రింబవళ్ళు, ఎడతెరిపిలేకుండా, వందలకొలది టన్నుల బరువుగల బాంబులను సార్డీనియా, సిసిలీ, ఇటలీ, జర్మనీలపై వేసి పరిశ్రమలను, రాకపోకలను విధ్వంసం చేస్తున్న మాట నిజమే. ఈ బాంబుదెబ్బలకే ఇటలీ లొంగిపోతుందని, కొంతమంది విప్లవప్రతిఘాతకులు ఆశలు గల్పించుతున్నారు. డార్లన్ నాటకం తిరిగి ఆడటానికి తలటుగంటున్నారు.

కాని, దెబ్బలు తిన్నకొద్దీ, అక్షరాజ్యాలు, ఒకటికొకటి మరింత అంటిపెట్టుక కూర్చుంటున్నాయి. ఈనాడు ఇటలీ ప్రత్యేక సంధిచేసుకొనే స్థితిలో లేదు. అలా సంధిచేసికొన్నపక్షంలో, మిత్రరాజ్య ప్రజల కోపాగ్నిలో, తమను అనవసరంగా యుద్ధ గుండంలోకి ఈడ్చినందుకు మండుతున్న ఇటాలియన్ ప్రజల క్రోధాగ్నిలో, ముసోలినీ ముఠా మలమల మాడి చావవలసివస్తుందని తెలుసు. అందుచేతనే తమ సైన్యాలకు, 'చివరిదాకా పోరాడాలి' అని ముసోలినీ నినాదమిచ్చింది.... చర్చిల్, అమెరికన్ పత్రికా విలేఖరులతో, ఇటలీవిషయంలో "దాను ఆయుధబలం మీదనే ఆధారపడతా" మని చెప్పడం బాగానేవుంది. కాని, "ఇటాలియన్ ప్రజలు తమ నాయకులను తొలగించుకొంటే, నూతనయూరప్‌లో వారికి స్థానమున్నద"ని చర్చిల్ సూచించడం — ఈడెన్, "బాంబుల బాధను చివరిదాకా చూడటమో, అపుకొనడమో, ఇటాలియన్ ప్రజలమీదనే వుంది." అని హెచ్చరించడం, ఇంకా డార్లన్ నాటకపు వాసనలనే తెలియజేస్తున్నాయి

ఇటాలియన్ ప్రజలను తిరుగుబాటుచేయుమనడంలో తప్పులేదు కాని అందుకు తగిన ఉత్సాహం కల్పించాలి. అసందిగ్ధ ప్రకటనలుగాక, ప్రజల దాస్యవిమోచనమే తమ ఆశయమని ప్రకటించాలి.

అలా చేస్తున్నారా? ఆఫ్రికాలోని ఫ్రెంచి ప్రజలకు స్వాతంత్ర్యం ప్రకటించలేదు. డీగాల్ - జీరోల మధ్య అఘాతం పూడ్చలేదు. ఇండియా - బర్మాల స్వాతంత్ర్యం ప్రకటించలేదు. ఇండియాలో జాతీయైక్యతకై చేయజూచిన గాంధీజీ లేఖను జిన్నాకు పంప నిరాకరించారీ మొండిఘటాలు.

కామ్రేడ్
తుమ్మల వెంకటరామయ్య

విద్రోహుల ప్రయత్నం

మొదట జర్మనీ ఆపై జపాను అను సూత్రంతో, మిత్రరాజ్యాలమధ్య సంయుక్త వ్యూహం లేకుండా చేస్తున్న దెవరు? పీడిత చైనాకు సహాయం చేయడానికి, బర్మా విముక్తికి, వందల కొలది "ఫోర్త్" ఆర్మీలను సృష్టించగల జాతీయ ప్రభుత్వాన్ని నిరాకరించుతున్న దెవరు? ఈ నాటివరకు జీరో - డిగాలీలను కలిసికొనసీయకుండా అడ్డుపెట్టిన దెవరు? సామ్రాజ్యవాదులలోని విప్లవ ప్రతిఘాతక ఫాసిస్టు అనుకూలురే. ఈ మొండిఘటాల చేతుల్లోనే పౌరపరిపాలన వుంటే ప్రపంచ వినాశనం తప్పదు.

అందుచేతనే ప్రపంచప్రజలు మేల్కొన్నారు. ఫాసిస్టురాక్షసులు, తమ అంతిమ బలాన్నంతా కేంద్రీకరించి ఆఖరిదెబ్బ గొట్టాలని ప్రయత్నించే ఈ సమయంలో, ప్రతిదేశంలోను విశాలమైన జాతీయైక్యత అవసరం అట్టి ఐక్యతయే, ఫాసిస్టు క్రూరమృగాల నుండి, తమ మాతృదేశాలను రక్షించగలదు. ఇది గుర్తెరిగిన ఆక్రమిత యూరప్ ప్రజలు, ఎన్నో అష్టకష్టాలమధ్య, కృషిచేస్తున్నారు. ఈ ఐక్యతకై కమ్యూనిస్టులు ముందుండి పని చేస్తున్నారు.

ఆక్రమితయూరప్‌లో ఐక్యత

ఫ్రెంచి పార్లమెంటుసభ్యుడూ, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యుడూ నగు ఫెర్నాండ్ గ్రెనీర్ తెలిపినదేమిటి? "ఈనాడు ఫ్రాంసులో అతివాద - మితవాదభేదంలేదు. ఫాసిస్టు అనుకూలురు, ప్రతికూలురూ అనేదే భేదం." ఫాసిస్టుఅనుకూలురైన కొన్ని ముఠాలుకూడ జర్మనీ ఆక్రమణతో కండ్లు తెరిచి కాని, ఈనాడు ఎలా స్వాతంత్ర్యయోధులతో కలసి పోరాడుతున్నారో తెలిపాడు. కార్మికులలో కమ్యూనిస్టుల - కమ్యూనిస్టులు కానివారలమధ్య ఎలా ఐక్యత ఏర్పడిందో చెప్పాడు.

మే 9 వ తేదీన, మాస్కోలో సమావేశమైన అఖిలస్లావ్ ప్రజల సమావేశంకూడ ఇదే తెలియజేస్తుంది. దానిలో ఒక ప్రతినిధి చెప్పినదానినిబట్టి, యుగోస్లావియాలో, 100 కి పైగా పట్టణాలు వేలకొలది గ్రామాలు గెరిల్లా చేతులలో నున్నాయని తెలియచెప్పారు. ఆఫ్రికానుండి తిరిగివచ్చిన ఇటలీ సైనికులు కమ్యూనిస్టు కరపత్రాల కట్టలను తెచ్చారని ఒక వార్త. ఈవిధంగా ఆక్రమిత యూరోపియన్ ప్రజలైక్యతతో యూరప్‌పై దండయాత్ర ఎప్పుడాయని ఎదురు చూస్తున్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ రద్దు : కామ్రేడ్ స్టాలిన్ ప్రకటన

ఇట్టి విప్లవ శక్తులను విచ్ఛిన్న మొనర్చడానికి, యుద్ధాన్ని, దాస్య ప్రజావిముక్తి అనే ప్రాతిపదికపై కొనసాగకుండా చేయడానికి, ప్రయత్నించే, విద్రోహుల ఆటలు కట్టాలంటే, ఆయా మిత్రదేశాలమధ్య, ఆయా దేశ ప్రజలమధ్య విశాలమైన ఐక్యత గావాలి. అట్టి ఐక్యతకు అవకాశం గల్గించడానికే, అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గం, వివిధ దేశాల పార్టీలను కేంద్రీకరించు సంస్థను (కొమింటరన్) రద్దు చేసింది. ఈవిషయంలో కామ్రేడ్ స్టాలిన్ రాయిటర్ విలేఖరికి ఇచ్చిన సమాధానాలు చూద్దాం. "అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దు చేయడం సక్రమం. సకాలంలో జరిగింది. ఎందుచేతనంటే, ఉమ్మడి శత్రువయిన 'హిట్లరిజం' మీద, స్వాతంత్ర ప్రియదేశాలు ఉమ్మడిగా దెబ్బతీయడానికి అవసరమయిన సంఘటనకు తోడ్పడుతుంది. ఇలా రద్దు చేయడం, సక్రమమని చెప్పడం ఎందుచేతనంటే—

(ఎ) ఇతర రాజ్యాల జీవితంలో కలుగజేసుకొని, బోల్షివిక్కుమయం గావించాలని 'మాస్కో' ప్రయత్నించుతుందనే హిట్లరు ముఠా చేసే అసత్య నేరారోపణను బట్టబయలు చేస్తుంది.

(బి) కార్మికోద్యమంలోనే కమ్యూనిస్టు వ్యతిరేకులు కొందరు, వివిధదేశాలలో కమ్యూనిస్టు పార్టీలపై మరొక దుష్ప్రచారం చేస్తున్నారు. తమ ప్రజల క్షేమాన్ననుసరించి గాక, బయట ఉత్తరవుల ననుసరించి పనిచేస్తున్నాయని వారి నింద. ఈ నిందకు కూడా స్వస్తిచెప్పబడుతోంది.

(సి) ఫాసిజానికి వ్యతిరేకంగా విస్పష్టమైన పోరాటం గావించడానికి - ఒకే జాతీయ స్వాతంత్ర్య ముఠాలో, మత—పక్ష—విభేదం లేకుండా, స్వాతంత్ర ప్రియ దేశభక్తులు, తమ తమ దేశాలలో వివిధ పురోగామిక శక్తులను, చేర్చడానికి సహాయపడుతుంది.

(డి) ప్రపంచాధిపత్యానికై పాటుబడే హిట్లరు ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు, స్వాతంత్ర్యప్రియ ప్రజలందరినీ, ఒకే అంతర్జాతీయ ముఠాలో చేర్చే అవకాశం సమస్తదేశాల దేశభక్తులకు కల్గించుతుంది. ఆవిధంగా, సమాన స్వాతంత్ర్య హక్కుపై ఆధారపడిన భ్రాతృత్వం వివిధజాతుల మధ్య ముందు కల్గడానికి అవకాశం ఇస్తోంది.

ఈ కారణాలన్నింటినీ కలిపి ఆలోచించితే, ఇది హిట్లరు నిరంకుశత్వ నిర్మూలనకై యుద్ధంగావించే మిత్రరాజ్యాల ఇతరదేశాల సంయుక్త సంఘటనను మరింతబలపరుచుతుంది.

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రదుచేయడం, తప్పక సకాలంలో జరిగిందని నా యభిప్రాయం. ఎందుచేతనంటే, ఫాసిస్టురాక్షసి తన అంతిమబలాన్నంతటినీ ఉపయోగించుతున్న ఈసమయంలో, స్వాతంత్ర ప్రియదేశాల ఉమ్మడి దండయాత్రను సంఘటిత పరచాలి; ఈ రాక్షసిని అంతమొందించి, ఫాసిస్టు పీడననుండి ప్రజలకు విముక్తి గల్గించాలి."

దీనిపై వేరేవ్యాఖ్యచేయడం అనవసరం. సుప్రసిద్ధ బ్రిటిషు రచయిత, స్పెయిన్‌లో ఇంటర్నేషనల్ బ్రిగేడ్ కమాండరూ అయిన విల్ఫ్రెడ్ మెకార్టీ ... తీర్మానంవల్ల 1. మిత్రరాజ్యాలలో ... చుతున్న గోబెల్సుకు తలనొప్పి వస్తుంది, ... తుంది. 2. ఆక్రమిత యూరప్‌లో తమ... డిమిట్రాఫ్, ఆంద్రీమార్టీ, పాషనారా ... కమ్యూనిస్టు నాయకులు, రహస్య ఉద్యమా... తున్నారు. ఆ ఉద్యమం బలపడుతుంది. ... వన్నగిలి ఈ ఉద్యమం తీవ్రతరమవుతుంది.

ఐక్యతకు అడ్డుదగులుచున్న బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకత్వం కాలిక్రింద పునాది కూలిపోతుంది. ... కనే హారీపాలిట్ "బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయ... ప్రత్యేకంగా స్టాలిన్ ప్రకటనను మననం చేయా...లని హెచ్చరించారు.

తమ జాతి క్షేమంకోసంగాక, మాస్కో ఆజ్ఞ... సరించి పనిచేస్తారనే మరొనిందకు చెంపపెట్టు తగిలింది. కమ్యూనిస్టు లెన్నడూ అలా చేయరనడానికి స్పెయిన్—చీనాలే ఉదాహరణలు. అవసరం వచ్చినప్పుడు, స్పెయిన్‌లో కమ్యూనిస్టు పిప్లు రెజిమెంటును రద్దుచేసి, ఇతరులతో చేతులు గలిపి మాతృదేశాన్ని సంరక్షించ ప్రయత్నించారు. చైనానుంగలి కూడా ఈవిషయంలో ఉదాహరణకు తీసుకోవచ్చు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని రద్దుగావించుట, స్టాలిన్ ప్రకటన, కామ్రేడ్ జోషి చెప్పినట్టు, "జాతీయ రక్షణకై దేశభక్తులైన ప్రజలందరినీ, పార్టీల నన్నిటినీ ఐక్యపరచే మన ప్రయత్నాన్ని బలపరుచుతాయి. 'బోల్షివిక్ భూతం' అనే మిథ్యను బయటపెట్టుటవల్ల మాస్కోనుండి ఇండియను కమ్యూనిస్టులు ఆజ్ఞలు తెచ్చుకుంటారనే అపవాదను - అనుమానాన్ని రద్దు చేయడంవల్ల, మనం దేశభక్తుల నందరిని చేరడానికి అవకాశం కల్గింది.

సోవియటు యూనియన్‌తోను యితర మిత్రరాజ్యాలతోను భుజము భుజమూ కలిపి, మాతృదేశాన్ని రక్షించుకోడానికిగాను, స్వాతంత్ర్యం సంపాదించుకోడానికిగాను, దేశభక్తుల నందరినీ ఒక శక్తివంతమైన సంయుక్త సంఘటనలోకి తీసుకురావడానికి అవకాశం ఏర్పడింది." 31—5—43.

(7 వ పేజీ తరువాయి) గింజలు గానుగ ఆడి, కొంత చమురును తీసివేసి, ఆ పిండినిగాని, నానబెట్టి, రోటిలో రుబ్బి ఆపిండినిగాని, పశువు 1 కి రోజుకు 1 శేరు చొప్పున పెడితే మంచిబలం. పాలు ఎక్కువయిస్తాయి. వేరుశనగ పిండిలోనూ, పొగాకు గింజలలోనూ, రోజుకు పశువు 1 కి.పక చారెడు వుప్పు కలపాలి. తవుడు ఎక్కువగా మేసేవాటికి కొద్దిరి రుబ్బివేయాలి. అజీర్తిని కొట్టివేసి పాలు ఎక్కువయిస్తాయి. అలాగే రేగుపిట్టు పశువులకు చాలా మంచిది. ఈ విధంగా మేపితే 7½ కోట్ల పశువులున్న మనరాష్ట్రంలోనే కోట్లకొలది సేర్లపాలను ఎక్కువ సంపాదించవచ్చు.

మాంసము

కోళ్ళనూ, గొర్రెలనూ, మేకల్నీ, బాతులను ప్రతిరైతూ విరివిగా పెంచాలి. గొర్రెలలో ప్రాంతాలను బట్టి కురమగొర్రె, నాటుగొర్రె, వగైరా జాతుల్ని పెంచాలి. కోళ్ళలోకూడా నాటుకోళ్ళనే కాకుండా, రోడ్‌అయిలెండురెడ్సు, లెగ్‌హారన్సు, మొదలయినవాటిని ఎక్కువగా పెంచాలి. ఎక్కువ మాంసము రావడమేకాకుండా గుడ్లుకూడా ఎక్కువ పెడతయి. రోడ్ అయిలెండ్‌రెడ్సు సంవత్సరానికి 300 గుడ్లు పెడతయి. తరువాత వైట్‌లెగ్‌హారన్సు సగటున 260 గుడ్లు పెడతయి. అలాగే బ్లాక్‌లెగ్‌హారన్సు కూడా. దేశవాళీకోళ్ళు సగటున 160 గుడ్లు మాత్రం పెడతాయి. బాతులలో ఖాకీకాంబెల్ బాతులకు మాంసము ఎక్కువవస్తుంది. ఈవిధంగా కూరగాయలూ, పాలూ, మాంసమూ, గ్రుడ్లు, ఎక్కువగా ఉత్పత్తి చేయుటకు ప్రతిరైతూ పూనుకోవాలి. రైతులేకాకుండా ప్రజలంతా వీలైనంతవరకు వీటిని వుత్పత్తిచేయాలి. అలా అయితేనే నేటి మన అవుసరాలను తీర్చుకోగలుగుతాం.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE